




# విజయభాను








విశాఖపట్నం, శనివారం 14-03-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 161 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# కరోనా.. కట్టడి చేద్దాం




- కలసికట్టుగా పనిచేద్దాం
- బలమైన వ్యూహాన్ని ప్రతిపాదించాలి
- పౌరులను సురక్షితంగా కాపాడుకోవాలి
- భయంకరమైన వైరస్‌ను తరిమికొడదాం
- సార్క్ దేశాలకు ప్రధాని మోదీ పిలుపు

న్యూఢిల్లీ : కరోనా వైరస్‌పై ఐక్య పోరాటానికి కలిసి రావాలని సార్క్ దేశాలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మన భూభాగం కరోనా వైరస్‌తో పోరాటం చేస్తుందన్న మోదీ.. దీన్ని నియంత్రించేందుకు ఆయా ప్రభుత్వాలు, ప్రజలు కలిసికట్టుగా పని చేస్తున్నారని తెలిపారు. ప్రపంచ జనాభాలో అత్యధికంగా జనాభా ఉన్న దక్షిణాసియాలో ఈ వైరస్‌ను అన్ని విధాలా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని మోదీ పేర్కొన్నారు. కరోనా వైరస్‌పై పోరాటం చేసేందుకు తరువాయి 2లో..

- అప్రమత్తం అవసరం
- అవగాహన కేంద్రాలు నెలకొల్పాలి
- విదేశీ ప్రయాణీకులకు పరీక్షలు
- కరోనా కోసం 1897 నాటి చట్టం..
- జగన్ సర్కార్ కీలక నిర్ణయం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి

అమరావతి: కరోనా (కోవిడ్- 19) నిరోధానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా వైరస్ అనుమానిత వ్యక్తులకు అవసరమైతే నిర్బంధ వైద్య చికిత్స అందిస్తామని ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో కరోనా నిరోధానికి ఎపిడమిక్ డిసీజెస్ చట్టం- తరువాయి 2లో..



## జీవీఎంసీ ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ రెండో జాబితా

విశాఖపట్నం: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్(జీవీఎంసీ) ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 54 మంది అభ్యర్థులతో రెండో జాబితాను విడుదల చేసింది. ఈ మేరకు జీవీఎంసీ ఎన్నికల బరిలో దిగే అభ్యర్థుల పేర్లను పర్యాటక శాఖా మంత్రి అవంతి శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నేత దాడి వీరభద్రరావు శుక్రవారం ప్రకటించారు.

**వైఎస్సార్‌సీపీ జీవీఎంసీ అభ్యర్థుల రెండో జాబితా**

***విశాఖ నార్త్- డివిజన్లు***

14వ డివిజన్ - కె.అనిల్‌కుమార్
24వ డివిజన్ - పద్మారెడ్డి
26వ డివిజన్ - పీలా వెంకటలక్ష్మి
43వ డివిజన్ - పెద్దిశెట్టి ఉష్రశీ
45వ డివిజన్ - కంపా నాక
48వ డివిజన్ - నీలి తిరుమలాదేవి
50వ డివిజన్ - వావిలాలపల్లి ప్రసాద్
51వ డివిజన్ - రెయ్యి వెంకటరమణ
54వ డివిజన్ - చల్లా రజిని
55వ డివిజన్ - శశికళ

***విశాఖ ఈస్ట్- డివిజన్లు***

10వ డివిజన్ - బొండా మాధవి
12వ డివిజన్ - అక్రమాని పుష్ప
17వ డివిజన్ - గేదెల లావణ్య
19వ డివిజన్ - సురడా వెంకటలక్ష్మి

***విశాఖ వెస్ట్- డివిజన్లు***

56వ డివిజన్ - అదాటి శ్రీనివాసరావు
58వ డివిజన్ - జి.లావణ్య
59వ డివిజన్ - పూర్ణశ్రీ
61వ డివిజన్ - దాడి సూర్యకుమారి
62వ డివిజన్ - పల్లా లక్ష్మణరావు
63వ డివిజన్ - పిలకా రామ్మోహన్‌రెడ్డి
89వ డివిజన్ - దొడ్డి కిరణ్
90వ డివిజన్ - చుక్కా ప్రసాద్‌రెడ్డి
41వ డివిజన్ - వై.ఫాతిమా రాణి

***విశాఖ సౌత్- డివిజన్లు***

30వ డివిజన్ - పి.జ్యోతి.



34వ డివిజన్ - జి.గౌరి
36వ డివిజన్ - కె.స్వర్ణలత
39వ డివిజన్ - కొల్లి సింహాచలం

***భీమిలి***

1వ డివిజన్ - అక్రమాని పద్మ
2వ డివిజన్ - సిహెచ్.కరుణాకర్‌రెడ్డి
3వ డివిజన్- ఎం.భారతి
4వ డివిజన్- ఏడుకొండలరావు
5వ డివిజన్- పి.వెంకటరమాదేవి
6వ డివిజన్ - డా.ప్రియాంక
7వ డివిజన్ - పోతుల లక్ష్మీ
98వ డివిజన్ - వై.వరాహ నరసింహం
65వ డివిజన్ - బి.నరసింహ పాత్రుడు
66వ డివిజన్- మహమ్మద్ ఇమ్రాన్
70వ డివిజన్ - వి.రామచంద్రరావు
71వ డివిజన్- ఆర్.రామారావు
73వ డివిజన్ - బి.సుజాత
74వ డివిజన్ - టి.వంశీరెడ్డి
75వ డివిజన్- కె.భారతి
76వ డివిజన్ - బి.రమణ
78వ డివిజన్- జి.గోవిందరాజు

తరువాయి 2లో..

## దిగజారుడు రాజకీయాలొద్దు



**విజయసాయిరెడ్డి**

అమరావతి : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. చంద్రబాబు ఎంతకైనా దిగజారతాడని విమర్శించారు. పోలీసులు, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు చంద్రబాబు కులాలు అంటగడుతున్నారని మండిపడ్డారు. వారిపై అధికార పార్టీ సానుభూతి తరువాయి 2లో..

## తిరుమలలో కరోనా కలవరం



తిరుపతి : భారత్‌లో కరోనా వైరస్ సోకుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో టీటీడీ ముందుస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. తిరుమల, అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల్లో అనుమానితుల గుర్తింపునకు పరికరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. ఈ క్రమంలోనే శుక్రవారం అలిపిరి టోల్ గేట్ వద్ద టీడీపీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో ధర్మారెడ్డిలు కరోనా నివారణ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే ప్రతి 2 గంటలకోసారి తిరుమలలో పరిశుభ్రత చర్యలు చేపట్టనున్నట్టు టీటీడీ పేర్కొంది. తిరుమల, తిరుపతిలో కరోనా వైరస్ అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించింది. మరోవైపు కరోనా తరువాయి 2లో..






## అప్రజాస్వామికంగా స్థానిక ఎన్నికలు

### అమిత్‌షాకు కన్నా లేఖ

అమరావతి: కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణ లేఖ రాశారు. ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు అప్రజాస్వామికంగా జరుగుతున్నాయని, కేంద్రం జోక్యం చేసుకోవాలని లేఖలో కన్నా కోరారు. పోలీస్‌శాఖ వైసీపీ ప్రతినిధుల పాత్ర పోషిస్తోందని, నామినేషన్లు దాఖలు చేయకుండా తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పోటీ నుంచి తరువాయి 2లో..

## నిర్మలా సీతారామన్‌తో బుగ్గన కీలక భేటీ..

ఢిల్లీ : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ కీలక భేటీలో పలు విషయాలపై నిశితంగా చర్చించారు. మరీ ముఖ్యంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రెవెన్యూ లోటుకు నిధులు ఇవ్వాలని నిర్మలాను బుగ్గన కోరారు. రాష్ట్రానికి ఆర్థికంగా ఆదుకోవాలని ఆర్థికమంత్రిని బుగ్గన కోరారు. అనంతరం మీడియా మీట్ నిర్వహించిన బుగ్గన.. భేటీకి సంబంధించిన విషయాలను మీడియాతో పంచుకున్నారు.

**భేటీలో చర్చకొచ్చిన అంశాలివీ..**

స్థానిక సంస్థలకు రావాల్సిన రూ.5 వేల కోట్ల గ్రాంటు విడుదల చేయాలని కోరాం. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం ఇవ్వాల్సిన 3 వేల కోట్లు విడుదల చేయాలి. పోలవరానికి నాబార్డ్ నిధులు రాష్ట్రానికి నేరుగా వచ్చేలా చూడాలని కోరాం. నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు.

## కేంద్ర ప్రభుత్వోద్యోగులకు డీఏ 4 శాతం పెంపు..

### జనవరి 1వ తేదీనుంచి వర్తింపు .. పింఛనుదారలకూ వర్తింపు



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇదో తీపి వార్త. కరవు భత్యాన్ని నాలుగు శాతం పెంచినట్లు కేంద్ర క్యాబినెట్ శుక్రవారం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం (డిఎ) కిస్తీని మరియు పింఛనుదారులకు డియర్‌నెస్ రిలీఫ్ (డిఆర్)ను 2020వ సంవత్సరం జనవరి 1వ తేదీ నుండి వర్తించేటట్లుగా విడుదల చేయడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది.

ధరలలో పెరుగుదలకు పరిహారంగా మూల వేతనం/ పింఛనులో 17 శాతంగా ఇప్పుడు ఉన్న రేటు కన్నా 4 శాతం పెంపుదల చోటు చేసుకోనుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇది వర్తిస్తుంది. ద్రవ్యోల్బణం పెరుగుదల, తగ్గుదల ఆధారంగా .. కరువు భత్యాన్ని ఇవ్వడం జరుగుతుంది. 4 శాతం డీఏ ఇవ్వడం అంటే.. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల నెల జీతం రూ.720 నుంచి 10,000 వరకు పెరగనున్నది.

ఈ ఏడాది జనవరి ఒకటవ తేదీ నుంచి డీఏ బాకీలు అందాల్సి ఉన్నది. ప్రస్తుతం కనీస వేతనంపై ఉన్న 17 శాతానికి అధికమని కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ తెలిపారు. డీఏ పెంపు వల్ల సుమారు 48 లక్షల ప్రభుత్వ ఉద్యోగులకు, 65 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి జరగనున్నది. డీఏ పెంపు వల్ల కేంద్రంపై సుమారు 14వేల కోట్ల అదనపు భారం పడనున్నది. ఈ పెంపుదల 7వ కేంద్రీయ వేతన సంఘం సిఫార్సులపై ఆధారపడి ఆమోదించినటువంటి సూత్రానికి అనుగుణంగా ఉంది.

## ముగిసిన మున్సిపల్ కౌన్సిలర్ల నామినేషన్ల పర్వం



నర్సీపట్నం: మున్సిపల్ కౌన్సిలర్ల నామినేషన్ల పర్వం శుక్రవారంతో ముగిసింది. చివరి కావడంతో వైసిపి, టీడీపీ, బిజెపి, జనసేన, సిపిఐ పార్టీల నుంచి పోటాపోటీగా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. 26, 27 వార్డుల నుంచి టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి అయ్యన్న సతీమణి చింతకాయల పద్మావతి, 25వ వార్డు నుంచి టీడీపీ అభ్యర్థిగా అయ్యన్న తనయుడు చింతకాయల రాజేష్ నామినేషన్లు వేశారు. అదే విధంగా 6వ వార్డు వైసిపి నుండి ఆడారి రమణమ్మ, 22వ వార్డు వైసిపి అభ్యర్థి రోహిణి, 17వవార్డు వైసిపి అభ్యర్థి గుడిబండి ఆదిలక్ష్మి, 16వ వార్డు వైసిపి అభ్యర్థి దేవత అరుణ, 14వ వార్డు తమరాన కృష్ణవేణి, 5వ వార్డు టీడీపీ అభ్యర్థి లాలం సత్యనారాయణ, 20వ వార్డు టీడీపీ అభ్యర్థి రామదాసు, 8వ వార్డు టీడీపీ నుంచి నీటికొండ గోవింద్, 13వ వార్డు టీడీపీ అభ్యర్థి చిటికెల కన్నూరునాయుడు, 15వ వార్డు టీడీపీ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు, 8వవార్డు జనసేన అభ్యర్థి హరి, 1వ వార్డు ఇండిపెండెంట్ మాకిరెడ్డి విజయకుమారి, 25వ ఇండిపెండింగ్ ఉప్పల సూర్యసన్యాసిశెట్టి, 15వ వార్డు బిజెపి అభ్యర్థి చిందాడ మాధవిలత, సిపిఐ పార్టీ 11వ వార్డు శ్రీరంగమంగ, మరికొంత మంది నామినేషన్లు వేశారు.

## విద్యార్థి దశలో క్రీడల వల్లే దేహదారుఢ్యం

### శ్రీచైతన్యలో ఘనంగా క్రీడోత్సవాలు

### ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణరాజు



నర్సీపట్నం: నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఇంటర్ హౌస్ క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. పాఠశాల ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం క్రీడల జెండా ఎగురవేసి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ బాల్య, కౌమార దశల్లో ప్రతీ రోజు దేహదారుఢ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలని, అందుకు ఆటపాటలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. తరగతిలో పాఠ్యాంశాలతో పాటు యోగా, మెడిటేషన్‌లపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల ఆరోగ్య విషయం పై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పరుగు పదాలు, ఖోఖో, వాలీబాల్‌తో పాటు ఇండోర్ గేమ్స్ నిర్వహించి బంగారు, రజిత, కాంస్య పథకాలతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. గెలుపొందిన విద్యార్థులకు ఉత్తరాంధ్ర ఏజియం సురేష్, ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ అభినందనలు తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన డంబుల్‌డ్రిల్, కోలాటనాట్యం, కర్రల విన్యాసం చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ బి.నారాయణరావు, ఇన్‌చార్జ్ నాగమైథిలీ, సత్యప్రభ, లక్ష్మణ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన సుర్ల సత్తిబాబు



మాకవరపాలెం: మండలంలోని పైడిపాల మాజీ పాల సొసైటీ అధ్యక్షులు సుర్ల సత్తిబాబు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో ఎంపిటిసి అభ్యర్థిగా పైడిపాల నుంచి ఆయన భార్య బరిలో దిగారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సత్తిబాబు తిరిగి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శేషుకుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. పైడిపాఅల ఎంపిటిసి బరిలో నిలిచిన రుత్తల రమణమ్మ గెలుపునకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడిపాల టీడీపీ నాయకులు రుత్తల రమణకుమారి, సిద్దాబత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 1నుంచి ఇంటింటికీ నిత్యావసర సరుకులు

కోటవురట్ల: వచ్చే నెల ఒకటి నుంచి రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఇంటింటికీ నిత్యావసర సరుకులను అందజేస్తామని తహశీల్దార్ రామారావు తెలిపారు. మండలంలో సుమారు 19281 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. వాటిలో 1377 మంది లబ్ధిదారుల రేషన్ కార్డుల్లో వివరాలు తప్పులు దొర్లాయన్నారు. వాటిపై విచారణ చేసి, అర్హత గల వారికి సరుకులను అందిస్తామన్నారు. 5, 10, 15, 20 కేజీల ప్యాకెట్లు వస్తాయని, రేషన్ డీలర్ల నుంచి గ్రామ వాలంటీర్లకు అందజేసి, లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## రాజుపేట ఎంపిటిసి స్థానం ఏకగ్రీవం



కోటవురట్ల: ఎంపిటిసి స్థానంకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోణి కొట్టింది. కోటవురట్ల మండలం రాజుపేట ఎంపిటిసి స్థానం ఏకగ్రీవమైంది. రాజుపేట ఎంపిటిసి స్థానికి వైసిపి పార్టీ తరపున ఎల్లపు గీతా గాయత్రి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. మిగిలిన పార్టీల తరపున ఎవరు నామినేషన్ వేయకపోవడంతో గీతా గాయత్రి ఎన్నిక ఏకగ్రీవం అయింది. అయితే అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు చర్యలు

### నాతవరం ఎస్సై రమేష్



నాతవరం: స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం జరిపేందుకు పోలీసుశాఖ సిద్ధంగా ఉందని నాతవరం ఎస్సై జె.రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన సరుగుడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ముందస్తు చర్యల్లో భాగంగా 435 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం పంపిణీ చేసినట్లు అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట వీఆర్వో శాంతికుమారి పాల్గొన్నారు.

## తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి

మాకవరపాలెం: తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు రామునాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షుడు వెంకటరమణ, తహశీల్దార్ రాణీఅమ్మాజి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. శెట్టిపాలెం గ్రామంలో కొందరి ఓట్లను ఎలాంటి సమాచారం లేకుండా కావాలనే తొలగించేశారని, వాటిని పునరుద్ధరించాలని వారు కోరారు.

## రహదారి నిర్మాణంతో తీరిన కష్టాలు

నాతవరం: మండలంలోని వెదురుపల్లిచమ్మచింత రోడ్డు పనులు పూర్తవ్వడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వెదురుపల్లి చమ్మచింత రహదారి వర్షాకాలంలో బురదమయంగా ఉండి నడవటానికి కూడా వీలు లేకుండా అధ్వాన్నంగా ఉండేది. కాలేజీలకు వెళ్లే విద్యార్థులు ఈ మార్గంలో సరుగుడు రోడ్డు వరకు నడిచే వెళ్లే వారు నాతవరం రావడానికి వర్షాకాలంలో నానా అవస్థలు పడుతన్నారు. రహదారి నిర్మాణం పూర్తితో అవస్థలు తొలగిపోయాయి.

## భారీ ఊరేగింపుతో మూడవ వార్డ్ టీడీపీ అభ్యర్థిని

## గంటా అప్పలకొండ నామినేషన్




భీమునిపట్నం : భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు భార్య గంటా అప్పలకొండ భారీ ఊరేగింపు తో వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. మత్స్యకార కుటుంబానికి చెందిన ఈమె గృహిణి. అయితే ఈమె భర్త గంటా నూకరాజు భీమిలి లో మాజీ కౌన్సెలర్ గా , టీడీపీ ఫ్లోర్ లీడర్ గా పనిచేసి ఇప్పుడు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. ఎల్లప్పుడూ ప్రజలలో వుండే నాయకుడిగా ఈయనకు మంచి పేరు ఉంది. అతను ప్రజా సమస్యలపై 10 నెలలు గా అతను చేసిన పోరాటాలు అతనికి కలసి వచ్చే అంశం. ఈ నామినేషన్ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి.అప్పల నరసింహ రాజు, విశాఖ పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి శ్రీభరత్ టీడీపీ సీనియర్ నాయుకులు మారోజు సత్య వర ప్రసాద్ (గొల్లబాబు) యరబాల.అనిల్ ప్రసాద్, గాడు అప్పలనాయుడు, చురకల. రమణ పి.యోగి, ఎస్ . జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ.సి.బి.కి చిక్కిన బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు

### మెస్ బిల్లుల మంజూరుకు లంచం డిమాండ్

### రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్న ఏ.సి.బి అధికారులు



ఏ.సిబిడి.ఎస్.పి మంగరాజు

చోడవరం: పిల్లలకు పాఠ్యాంశాలు బోధించి, వారికి నీతులు చెప్పాల్సిన ప్రధానోపాధ్యాయురాలు, అక్రమార్జనకు అలవాటు పడి లంచం తీసుకుంటూ ఏ.సీ.బి.కి చిక్కిన వైనం చోడవరం పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న డి.కృష్ణ కుమారి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం మెస్ బిల్లు 30 వేలు మంజూరు చేయటానికి భోజన పథకం నిర్వాహకురాలు సత్యవతి ఉరఫ్ మంగ దగ్గర 5 వేలు లంచం డిమాండ్ చేసింది. తన వద్ద అంత డబ్బులు లేవని, తాను డబ్బులు ఇచ్చుకోలేనని మొరపెట్టుకున్నా తరచూ ఫోన్ చేస్తూ వేధిస్తుండటంతో విసుగు చెంది ఏ.సీ.బి అధికారులను ఆశ్రయించింది. ఏ.సి.బి అధికారులు ఇచ్చిన సూచనల ప్రకారం 4,500 నగదును ప్రధానోపాధ్యాయురాలు కృష్ణ కుమారికి ఇస్తుండగా ఏ.సిబిడి.ఎస్.పి మంగరాజు, సి.ఐ. లక్ష్మణమూర్తి సిబ్బందితో కలసి ఆకస్మిక దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. శనివారం కోర్టుకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడులలో ఏ.సి.బి సిబ్బంది గఫూర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

***కనీస నిర్వహణలేక విద్యార్థినిల ఇబ్బందులు:***

పాఠశాలలో మంచినీటి శుద్ధి యంత్రం ఉన్నా తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదని పాఠశాల విద్యార్థినిలు వాపోతున్నారు. బాత్రూమ్‌లు ఉన్నా కనీస నిర్వహణ ఉండదని, తరగతి గదులలో ఫ్యానులు ఉన్నా కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుందని వేయడం లేదని విద్యార్థినిలు వాపోతున్నారు. దీనికి సంబంధించి అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని విద్యార్థినిలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలుగ చేసుకుని పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.



మొదటి పేజీ తరువాయి

## కరోనా.. కట్టడి చేద్దాం

## జగన్ సర్కార్ కీలక నిర్ణయం

1897ను అమల్లోకి తీసుకొచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ చట్టం ద్వారా రాష్ట్రంలో వ్యాధి తీవ్రత పెరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టవచ్చు. 1897లో బాంబే రాష్ట్రంలో ప్లేగు వ్యాధి నివారణకు బ్రిటిష్ ఇండియా ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం విదేశాల నుంచి వచ్చిన వారి వివరాలు అనునిత్యం సేకరిస్తున్నట్లు జవహర్‌రెడ్డి వివరించారు. సినిమా హాళ్లు, మాల్స్ వద్ద సూచనలు పాటించనివారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జవహర్‌రెడ్డి హెచ్చరించారు. నెల్లూరులో కరోనా వైరస్ సోకిన వ్యక్తి ఇటలీ నుంచి వచ్చాడని.. కరోనా నిర్ధారణ అయ్యాక వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో 55 మంది నమూనాలను పరీక్షలకు పంపించగా.. వాటిలో 47 మంది నమూనాల ఫలితాలు నెగటివ్‌గా వచ్చాయన్నారు. మరో 8 మంది ఫలితాలు రావాల్సి ఉందని జవహర్ రెడ్డి తెలిపారు. తిరుపతి స్విమ్స్‌లో కరోనా సంబంధిత పరీక్షలు నిర్వహిస్తున్నామని.. త్వరలో విజయవాడలోనూ కరోనా ల్యాబ్ అందుబాటులోకి వస్తుందని జవహర్‌రెడ్డి తెలిపారు. విజయవాడలో 60 ఐసీయూ బెడ్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైల్వే, విమానాశ్రయాల అధికారులతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నామని వివరించారు. అలాగే విమానాశ్రయాల్లో కరోనా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జవహర్ రెడ్డి తెలిపారు.

## కలిసికట్టుగా పని చేద్దాం: ప్రధాని పిలుపు

ఒక బలమైన వ్యూహాన్ని ప్రతిపాదించాలనుకుంటున్నానని మోదీ అన్నారు. మన పౌరుల ఆరోగ్యం గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చిద్దామని మోదీ ప్రతిపాదన చేశారు. సార్క్ (దక్షిణాసియా ప్రాంతీయ సహకార మండలి) దేశాలు.. భారత్, శ్రీలంక, నేపాల్, భూటాన్, మాల్దీవులు, పాకిస్తాన్, బంగ్లాదేశ్.

కలిసికట్టుగా పని చేద్దాం - భూటాన్ ప్రధాని

ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్‌పై భూటాన్ ప్రధాని లోటాయ్ త్సెరింగ్ స్పందించారు. నాయకత్వమంటే ఇది అని మోదీని ఆయన ప్రశంసించారు. ఈ ప్రాంత సభ్యులైన మనం ఈ సమయంలో కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతింటున్న నేపథ్యంలో తప్పకుండా సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో కరోనాను అరికట్టేందుకు తప్పకుండా పని చేస్తామన్నారు భూటాన్ ప్రధాని.

మోదీ చొరవ అభినందనీయం - మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం

కరోనా వైరస్‌ను నియంత్రించేందుకు ప్రధాని మోదీ తీసుకున్న చొరవ అభినందనీయమని పేర్కొంటూ మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం మహమ్మద్ ధన్యవాదాలు తెలిపారు. కరోనాను తరిమికొట్టేందుకు సమిష్టి కృషి అవసరమన్నారు. మోదీ ప్రతిపాదనను తమ ప్రభుత్వం స్వాగతిస్తుందన్నారు. పూర్తిగా మద్దతు ఇస్తామని ఇబ్రహీం స్పష్టం చేశారు.

శ్రీలంక సిద్ధంగా ఉంది - అధ్యక్షుడు గోటబయా రాజపక్స

కరోనాను నియంత్రించే చర్చలో చేరడానికి శ్రీలంక సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు గోటబయా రాజపక్స స్పష్టం చేశారు. ప్రధాని మోదీ చొరవకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి సమయాల్లో సంఘీభావంతో ఐక్యంగా ఉండి, మన పౌరులను సురక్షితంగా కాపాడుకోవాలని రాజపక్స అన్నారు.

పౌరులను రక్షించుకుందాం..

కరోనాని నియంత్రించాల్సిందే - నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి

ప్రధాని మోదీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి ప్రకటించారు. సార్క్ దేశాలతో కలిసి పని చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ భయంకరమైన వైరస్ నుంచి మన ప్రజల్ని సురక్షితంగా ఉంచుకోవాలని కేపీ శర్మ అన్నారు.

## తిరుమలలో కరోనా కలవరం

ఆందోళనల నేపథ్యంలో వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్టలో ఏప్రిల్ 7న నిర్వహించే కోదండరామస్వామి కళ్యాణన్ని రద్దు చేసే యోచనలో టీటీడీ ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ వేడుకకు లక్ష మందికి పైగా భక్తులు హాజరుకానుండడంతో.. కళ్యాణం నిర్వాహణకు సంబంధించి ప్రభుత్వానికి లేఖ రాసినట్టు సింఘాల్ తెలిపారు. కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అనుమతించకపోతే ఆలయంలోనే సూక్ష్మంగా స్వామివారి కళ్యాణం నిర్వహిస్తామని చెప్పారు.

## జీవీఎంసీ ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ రెండో జాబితా

86వ డివిజన్- బి.సుబ్బారావు
87వ డివిజన్- పి.విజయలక్ష్మి

**పెందుర్తి**

93వ డివిజన్- డి.అప్పలరాజు
94వ డివిజన్-ఎ.మురళీకృష్ణ
97వ డివిజన్ - జి.వెంకటలీలావతి
84 డివిజన్- పి.యశోద

**అనకాపల్లి**

80వ డివిజన్ - కె.నీలిమ
81వ డివిజన్- పి.లక్ష్మీసౌజన్య
82వ డివిజన్- ఎం.సునీత
83వ డివిజన్ - జె.ప్రసన్నలక్ష్మి

## దిగజారుడు రాజకీయాలొద్దు

పరులనే ముద్ర వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు ఎల్లో మీడియా కమ్మగా సన్నాయి మోగిస్తోందన్నారు. వీటిని ప్రజలు నమ్ముతారని చంద్రబాబు భ్రమపడుతున్నారని ఎద్దేవా చేశారు. అఖరున ఎందుకు ఓడిపోయానో అర్థం కావడం లేదని చంద్రబాబు శోకాలు పెడతారని వ్యాఖ్యానించారు.

## అప్రజాస్వామికంగా స్థానిక ఎన్నికలు

తప్పుకుంటేనే కేసులు తీసేస్తామని బెదిరిస్తున్నారని, వైసీపీకి ఓటేయకపోతే సంక్షేమపథకాలు ఆపేస్తామని వాలంటీర్లు బెదిరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిశ్శబ్ద ప్రేక్షకుడిగా మారిపోయిందన్నారు. సీఈసీ, రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం దిశానిర్దేశం చేయాలని లేఖలో కన్నా లక్ష్మీనారాయణ కోరారు.

## 59 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి గా ఉరుకూటి శారద



గాజువాక: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో 59వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి గా వార్డ్ స్థానికురాలు ఉరుకుటి శారద శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ర్యాలీగా జ్ఞానపురంలోని జోన్4 కార్యాలయనికి చేరుకొని వైసిపి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను వైకాపా లో ఉంటూ అనేక సేవాలందించనని అయితే పార్టీ టిక్కెట్ తనకు కేటాయించ కుండా పార్టీ మొండి చెయ్యి చూపించదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు అభిప్రాయం మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసానని,ప్రజలు తనను ఆస్వీరదించాలని, కార్పొరేటర్ గా గెలిపించాలని కోరారు.

# ఏజెన్సీలో నిఘా చర్యలు

అరకులోయ, స్థానిక జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు సమీపించిన నేపద్యంలో హుకుంపేట, పెదగరువు మూడు రోడ్ల కూడలి వద్ద హుకుంపేట పోలీసు సిబ్బంది సోనియా (ఏ.ఎస్.ఐ) ఆధ్వర్యంలో భారీ తనిఖీలు చేపట్టారు. అరకు నుండి పాడేరు, పాడేరు వైపు నుండి అరకు వచ్చేపోయే వాహనాల్ని ఆపి భారీ తనిఖీలు చేపట్టారు. ప్రతీ ఒక్క వాహనదారుడి సంచులన్నీ తెరచి తనిఖీలు చేశారు.



## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా - పిళ్ళా మంగమ్మ



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 లో ఎన్నికలలో ప్రధాన పార్టీలు హామీ తుమీ తలపడనున్నాయి ఎన్నికల బరిలో నిలిచేందుకు నామినేషనలతో సిద్ధమయ్యారు. ఈ క్రమంలో 7వ వార్డు తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా నగర కార్యవర్గ సభ్యులు పిల్ల వెంకట రావు సతీమణి పిళ్ళా మంగమ్మ శుక్రవారం ఉదయం జోన్ 1 కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం తో వెనుకబడిన మా ప్రాంతాన్ని దశ దిశాల అభివృద్ధి చేస్తామని పార్టీకి వన్నె తెచ్చే విధంగా నడుస్తామని తెలిపారు.పార్టీ నాకు ఈ అవకాశం కల్పించినందుకు నేను పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు కు ఋణపడి ఉంటానని అన్నారు.నాకు ఓటు వేసి గెలిపిస్తే వార్డుల్లో వుండే ప్రతి సమస్యను తెలుసుకుని నా వంతు పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

## అట్టహాసంగా రొయ్యి వెంకటరమణ నామినేషన్ ...



కంచరపాలెం : వైసీపీ విశాఖ జిల్లా పార్లమెంట్ ఎస్సి సెల్ అద్యక్షుడు రొయ్యి వెంకటరమణ ఉత్తర నియోజకవర్గం జీవీఎంసీ 51వ వార్డు వైసీపీ కార్పొరేటర్ గా అధికారికంగా శుక్రవారం మద్యాహ్నం నామినేషన్ దాఖలు చేసారు.

ఈమేరకు జ్ఞానపురం జీవీఎంసీ జోన్ -4 కార్యలయంలో ఎన్నికల రిటానింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ తన సేవను గుర్తించి కార్పొరేషన్ ఎన్నికల్లో అవకాశం కల్పించినందుకు వైసీపీ ముఖ్య నాయకులకు ముఖ్యమంత్రి జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు . అంతకుముందు ర్యాలీగా బయల్దేరిన ఆయన వెంట్ల పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు అబిమానులు స్థానిక ప్రజలు పాల్గున్నారు.

# జివిఎంసికి ఆఖరి రోజు దాఖలైన నామినేషన్లు

### జివిఎంసి కమిషనర్ పి కోటేశ్వరరావు

విశాఖపట్నం: జివిఎంసికి జరుగబోయే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణకు ఆఖరి రోజైన తే.13-3-2020 దీ గం.3.00 ల వరకు 751 నామినేషన్లు అభ్యర్థుల నుండి రిటర్నింగు అధికారులు స్వీకరించారు. జోన్-1 కు 53 నామినేషన్లు, జోన్-2 కు 109 నామినేషన్లు, జోన్-3 కు 102 నామినేషన్లు, జోన్-4 కు 170 నామినేషన్లు, జోన్-5 కు 185 నామినేషన్లు, జోన్-6 కు 66 నామినేషన్లు, అనకాపల్లి జోన్‌కు 46, భీమిలి జోన్‌కు 20 నామినేషన్లు దాఖలు చేశారు.

## పోటా పోటీగా 98 వ వార్డు అభ్యర్థులుగా బీజేపీ, వైసీపీ అభ్యర్థుల నామినేషన్

రాజకీయ ప్రక్షాళన కొరకు నన్ను గెల్పించండి



సింహాచలం: 98వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా బీజేపీ జనసేనా బలపర్చిన పేరి శ్రావణ్ కుమార్ మరియు వైసీపీ అభ్యర్థిగా యర్ర వరంబాబు శుక్రవారం నాడు కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ముందుగా సింహాద్రి నాథున్ని దర్శించుకొని నామినేషన్ పత్రాలు స్వామి చెంత ఉంచి ఆలయంలో నామినేషన్ నింపి అప్పన్న ఆశీర్వాదంతో తొలిపావంచ వద్ద పూజలు చేసి ఊరేగింపు గా భయలు దేరారు ఈ ఊరే గింపులో బీజేపీ కార్యకర్తలు నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా యువత తరిలివచ్చారుఈ సంధర్భంగా భారీ ర్యాలీ చేపట్టారు

అనంతరం వేపగుంట జోనల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మీరందరూ నాకు వక అవకాశం కల్పించాలని తద్వారా శక్తివంచన లేకుండా మీకు అన్నివేళలా అందుబాటులోఉంటానని యువత ద్వారా మాత్రమే మార్పు సాధ్యమనిరాజకీయ ప్రక్షాళన కొరకు బీజేపీ జనసేన కలిసి పనిచేస్తున్నాయనీ కనుక మీరందరూ అఖండ విజయం తో గెల్పించాలని శ్రావణ్ కోరారుఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## జివిఎంసి ఎన్నికలకు సరిపడినంత సామగ్రి సిద్ధం చేయండి

విశాఖపట్నం : జివిఎంసి ఎన్నికల నిర్వహణ నిమిత్తం జోనల్ స్ధాయిలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించే నిమిత్తం అదనపు కమిషనర్ తమీమ్ అన్సారియా రెండవజోన్, మూడవజోన్‌లలో సందర్శించి, సంబంధిత జోనల్ కమిషనర్లతో మాట్లాడారు. ఆయా జోన్‌లలో గల వార్డు ఎన్నికలకు సరిపడినంత సామగ్రిని పోలింగు కేంద్రాలు వారీగా ఉంచాలని, ఏమైనా సామగ్రి అవసరమైతే వాటిని వెంటనే జివిఎంసి ప్రధాన కార్యాలయపు ఎన్నికల విభాగానికి తెలియపరిచి, జోనల్ కార్యాలయానికి తీసుకురావాలని, ఎటువంటి సామగ్రి కొరత ఏర్పడకూడదని, జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

పోలింగు సమయంలో మెటీరియల్ కొరత ఏర్పడితే సంబంధిత జోనల్ అధికారులు బాధ్యతవహించాలని హెచ్చరించారు.

# గీతం ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం







సాగర్‌నగర్: స్థానిక పిలకవాని పాలెం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈసిఇ విభాగం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరాన్ని శుక్రవారం గీతం ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్ధం చేసుకోవాలన్నారు. ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాద్యతను మరవకూడదన్నారు. గీతం విద్యార్థులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి నిరంతర కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో స్ఫూర్తి నింపుతున్నారని కొనియాడారు. గీతం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాఠశాల నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు.

కార్యక్రమంలో ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.వి.ఎస్. జయశ్రీ, గీతం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.వినోద్‌కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

100 మందికి పైగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మూడు రోజుల పాటు పాఠశాల విద్యార్థులతో గడిపి వారికి వివిధ పోటీలను నిర్వహించనున్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. బాలికలకు ఆరోగ్య పరమైన సూచినలు చేశారు.

## 5,6 వార్డుల్లో నామినేషన్లు వేసిన జనసేన అభ్యర్థులు





మధురవాడ : మహా విశాఖ జోన్ 1 లో ఎన్నికల వేళా నామినేషన్ల పర్వం ఊపందుకొంది. ఈ క్రమంలో 6 వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థిగా పోతిన అనురాధ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు వన్నెపురెడ్డి సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జోన్ 1 కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసారు.

నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ నాకు ఈ అవకాశం కల్పించినందుకు నేను పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు ఋణపడి ఉంటానని అన్నారు.నాకు ఓటు వేసి గెలిపిస్తే వార్డుల్లో వుండే ప్రతి సమస్యను తెలుసుకుని తీర్చేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

అలాగే 5 వ వార్డు నుంచి కూడా యడ్ల లక్ష్మి కూడా నామినేషన్ దాఖలు చేసారు. నామినేషన్ కార్యక్రమంలో ఇరు వార్డు అధ్యక్షులు సంతోష్ నాయుడు,బోయి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన

## జిల్లా అబ్జర్వర్ ప్రవీణ్ కుమార్



నర్సీపట్నం: జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం నర్సీపట్నం మండల పరిషత్ ఎన్నికల నిర్వహణను పరిశీలించారు. ఎన్నికల విధుల్లో హాజరైన వారికి జరుగుతున్న తరగతులను పరిశీలించారు.

అలాగే వచ్చిన నామినేషన్లు, నామినేషన్‌లో తీసుకునే జాగ్రత్తలు పై పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి సరోజినితో చర్చించారు.

మండల పరిషత్ అలాగే మున్సిపల్ ఎన్నికల సంబంధించిన అధికారులు పనితీరుపై ప్రవీణ్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.

## అభిమానులతో ర్యాలీగా వెళ్ళి నామినేషన్ దాఖలు చేసిన అనిల్ కుమార్ రాజు

విశాఖ సిటీ: వైస్సార్ పార్టీ 14 వార్డు అభ్యర్ధి అభ్యర్ధి గా కఠారి అనిల్ కుమార్ రాజు శుక్రవారం అభిమానులతో ర్యాలీగా జోన్-2 ఆఫీస్ కు వెళ్లి రెండు సెట్లు నామ పత్రాలు దాఖలు చేశారు. గురువారం ముహూర్తం కోసం రెండు సెట్లు దాఖలు చేసినప్పటికీ శుక్రవారం పార్టీ అభ్యర్థి గా వై కా పా అధికారికంగా అధికారికంగా ప్రకటించటంతో వార్డు వైకాపా నాయకులు, అభిమానులతో కలిసి ర్యాలిగా వెళ్లి మరలా రెండు సెట్లు నామ పత్రాలు దాఖలు చేశారు.



చదవండి
చదివించండి
విజయభాను



*39వ వార్డు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్ వేసిన సనపల రవీంద్ర భరత్*

### కరోనా నివారణ సమాచార బ్యానర్లు ఏర్పాటు చేయాలి

శ్రీకాకుళం: కరోన వైరస్ సమాచార బ్యానర్లు అన్ని హోటల్స్, దేవాలయాల్లో ఏర్పాటు చేయాలని పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు హోటల్స్ యజమానులు, దేవదాయ శాఖ అధికారులను కోరారు. రాష్ట్రంలో కరోనా వైరస్ ప్రభలకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ప్రజలకు తగిన అవగాహన కలిగించుటకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర పర్యాటకశాఖ ముఖ్యకార్యదర్శి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తూ జిల్లాల్లో గల హోటల్స్, ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో కరోనా వైరస్ సమాచారంతో బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారని చెప్పారు.

జిల్లాలో అన్ని హోటల్స్ యజమానులు, దేవదాయ శాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి హోటల్‌లో చేతులు శుభ్రపరచు ప్రదేశంలో చేతులు శుభ్రపరచుకునే శానిటైజర్, టిష్యూ పేపర్లు, విధిగా పెట్టాలని ఆయన అన్నారు.

## జివిఎంసి ఎన్నికల రూటు అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమము



విశాఖపట్నం :- జివిఎంసి ఎన్నికల నిర్వహణకు గాను అన్ని జోన్ల యందు గల 98 వార్డుల్లో ఏర్పాటు చేసిన 1712 పోలింగు కేంద్రాల్లో పోలింగు సజావుగా సాగేందుకు గాను 204 రూట్లు ఏర్పాటు చేయడమైనది. ఒక్కొక్క రూటు కు గాను ఒక్కొక్క రూటు ఆధికారి చొప్పున రిజర్వుతో కలుపుకొని 234మంది రూటు అధికారులను నియమించారు. అందరి రూటు అధికారులకు ఈ రోజు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో గల సమావేశమందిరంలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. రూటు ఆధికారులు పోలింగు ఏర్పాట్లు సమయంలో కీలక బాధ్యతలు నిర్వహించాలని, వారికి మెజిస్టీరియల్ అధికారం ఇచ్చే అవకాశం ఉన్నందున, అతిజాగురుతతో పనిచేయాలని కమిషనర్ పి.కోటేశ్వరరావు రూటు అధికారులకు సూచించారు.

జాయింట్ కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ రూటు మ్యాపులు ఆధారంగా రూటు అధికారులు విధులు నిర్వహించాలని, డిస్ట్రీబ్యూషన్ కేంద్రం నుండి పోలింగు కేంద్రానికి మరియు పోలింగు పూర్తయిన తర్వాత, రిసెప్షన్ కేంద్రానికి ఏర్పాటు చేసిన రూట్లలో పోలింగు సిబ్బంది పోలింగు మెటీరియల్‌తో సాఫీగా చేరే బాధ్యత రూటు అధికారులదని, రూటు అధికారులందరూ రూట్లుతో పాటు, పోలింగు కేంద్రాలు అనేకసార్లు సందర్శించాలని ఎన్నికల సిబ్బందితోను, జోనల్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నోడల్ అధికారి మరియు పర్యవేక్షక ఇంజనీరు కెవిఎన్ రవి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, జివిఎంసి కన్సల్టెంటు జివివిఎస్ మూర్తి రూటు అధికారులకు సమావేశంలో పలు సూచనలు చేశారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్లు రాజారావు, శ్యాంసన్‌రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చిరంజీవి, రాయల్‌బాబు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికలకు హాజరగు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

ఎన్నికల విధులకు హాజరవుతున్న వివిధ ప్రభుత్వ ఆధికారులు, ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుటకు అందుబాటులో లేనట్లయితే ఎన్నికల తే.23-3-2020 నాటికి 7 రోజులు ముందుగా తమ ఓటును వేయుటకు పోస్టల్ బ్యాలెట్ కొరకై ఫారం-21 ( XXI ) నందు సంబంధిత వార్డు రిటర్నింగు అధికారికి దరఖాస్తు చేసుకోవాలని జివిఎంసి కమిషనర్ పి.కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## మీ టూ ఉద్యమం

మీ టూ ఉద్యమం వల్ల మహిళలపై లైంగికదాడులు ఆగిపోతాయా? సమాజం మారిపోయిందా అనే ప్రశ్నలు కొందరిలో తలెత్తవచ్చు. హాలీవుడ్‌లో కూడా వేధింపులు, లోబరుచుకోవడం ఇక ముందు కూడా ఉండవచ్చు. కానీ మీ టూ ప్రభావం అసలే లేకుండా పోదు. అవకాశం దొరికిన వెంటనే మహిళలను వేధించడం మునుపటంత యథేచ్ఛగా సాగదని చెప్పవచ్చు. హాలీవుడ్‌లోని పలువురు ప్రముఖులు తమ ప్రాభవాన్ని కోల్పోవడానికి ఈ ఉద్యమం కారణమైంది. ఒక్క అమెరికాలోనే కాదు, ప్రపంచమంతటా, ఒక్క హాలీవుడ్‌లోనే కాదు అన్నిరంగాల్లో మహిళలను వేధిస్తే ఏ క్షణాన్నయినా అది బయటపడి మెడకు చుట్టుకోవచ్చుననే భయం కీచకుల్లో వ్యాపించింది. దశాబ్దాల పాటు దాదాపు వంద మంది మహిళలపై లైంగికదాడికి పాల్పడిన హాలీవుడ్ దిగ్గజం వెయిన్‌స్టీన్‌కు రెండు కేసులలో 23 ఏండ్ల జైలు శిక్ష పడటంతో, 'తొడలు విరిగిపడిన దుర్యోధనుడి'లా ఆయన దీనాలాపన చేసిన ద ృశ్యాన్ని ప్రపంచమంతా గమనించింది. మాజీ ప్రొడక్షన్ అసిస్టెంట్ మిమి హలేయిపై లైంగికదాడి జరిపినందుకు, ఒకప్పటి వర్ధమాన నటి జెస్సికా మాన్‌పై లైంగికదాడికి పాల్పడినందుకు ఆయన 67 ఏండ్ల వయసులో జైలుశిక్ష అనుభవించవలసి వస్తున్నది. ఈ కేసులో వెయిన్‌స్టీన్ అప్పీలు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, అపర కీచకుడిగా ఆయనపై పడిన ముద్ర మాత్రం చెరిగిపోనిది. 2017 అక్టోబర్‌లో లైంగికదాడుల ఆరోపణలు వచ్చిన తర్వాత ఆయనను చలనచిత్ర కళలు, శాస్త్రాల అకాడమీ నుంచి బహిష్కరించారు. ఇప్పుడు పడిన జైలుశిక్షే కాకుండా మరికొన్ని కేసుల్లో విచారణ సాగుతున్నది. ఆయన బారిన పడిన వారిలో ప్రము ఖ తారామణులు కూడా ఉన్నారు. వెయిన్‌స్టీన్ మహిళల పట్ల అత్యంత హీనంగా వ్యవహరిస్తారని బహిరంగంగానే చెప్పుకునేవారు. టాక్ షోలలో మహిళలు ఆయన హెూటల్ గదికి పిలిస్తే వెళ్ళవద్దంటూ హాస్యోక్తులు విసిరిన సందర్భాలున్నాయి. ఇంత నిర్లజ్జగా వ్యవహరించినా ఆయనపై ఏ ఒక్కరూ ధైర్యంగా నేరారోపణ చేయలేకపోయారు. హాలీవుడ్‌లో అగ్రశ్రేణి నిర్మాత అయిన వెయిన్‌స్టీన్‌ను ఎదిరించడమంటే తమ సినీ జీవితానికి చరమగీతం పాడినట్టేననే అభిప్రాయం ఉండేది. కానీ అనూహ్యరీతిలో ఒక్కొక్కరూ బయటకువచ్చి తాము అనుభవించిన క్షోభను వెళ్ళబోసుకోవడంతో వెయిన్‌స్టీన్ లీలలు సీరియల్ కథనంలా బయటకువచ్చాయి. తానెవరిపైనా లైంగికదాడి జరుపలేదని, వారి సమ్మతితోనే జరిగిందంటూ ఆయన చేసుకున్న సమర్థింపును ఎవరూ నమ్మడం లేదు. తనపై వచ్చిన ఆరోపణలు ప్రచురితం కాకుం డా నిరోధించడానికి, ఆరోపణలు చేసే వారి నోరు నొక్కడానికి వెయిన్‌స్టీన్ ప్రైవేటు డిటెక్టివ్‌లను ఉపయోగించుకున్న తీరు కూడా బయటపడ్డది. తనపై ఆరోపణలు చేసే పాత్రికేయులు, మహిళల గతాన్ని తవ్వితీసి వారిని ఇబ్బందులు పెట్టడానికి ఆయన ప్రయత్నించాడు. కానీ తనపై వచ్చిన ఆరోపణల తీవ్రత ముందు నిస్సహాయుడైపోయాడు. వెయిన్‌స్టీన్ బాధితులే కాదు, ఇతరత్రా వేధింపులకు గురైనవారు కూడా తమ గోడు వెల్లడించడంతో 'మీ టూ' ఉద్యమం మొదలై ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. దాదా పు ఎనభై ఐదు దేశాల్లో మహిళలు ముందుకు వచ్చి తాము అనుభవించిన వేధింపులను ధైర్యంగా వెల్లడించడం మొదలుపెట్టారు. దీంతో ఆయా సంస్థల్లో వేధింపులను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోక తప్పలేదు. యురోపియన్ పార్లమెంటు కూడా వేధింపులపై చర్చ జరుపవలసి వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం- ప్రపంచవ్యాప్తం గా మూడో వంతు మహిళలు వేధింపులకు గురవుతున్నారు. 54 శాతం మహిళలు అవాంఛనీయమైన చేష్టలను ఎదుర్కొంటున్నట్టు 2017 లో అమెరికాలోని ఒక వార్తా చానెల్, ఒక పత్రిక జరిపిన సర్వేలో తెలిసింది. 95 శాతం ఉదంతాల్లో దోషులకు శిక్ష పడటం లేదు.

# 6వ వార్డులో మంత్రి కుమార్తె నామినేషన్



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 లో ఎన్నికల నామి నేషన్ల చివరి రోజు సందడిగా ముగిసింది ఈ క్రమంలో 6 వ వార్డ్ వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ ప్రియాంక ముత్తంశెట్టి శుక్రవారం నామినేషన్ వేశారు. అనంతరం ప్రియాంక మాట్లాడుతూ తనను నమ్మి పార్టీ టికెట్ ఇచ్చిన వైసీపీ అధినేత జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు అలాగే తండ్రి అడుగు జాడల్లో నడిచి వార్డ్ ను అభివృద్ధి పదంలో తీసుకువెళ్తానని అదే విధంగా వార్డులో నున్న అన్ని సమస్యలను తెలిసుకొని పరిస్కారం దిశగా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో భర్త శ్రావణ్, భీమిలి నియోజకవర్గ ఇంచార్జి ముత్తంశెట్టి మహేష్, ఈ ఎన్ ఎస్ చంద్రరావు, వార్డ్ అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాస రావు, పోతిన ఎల్లాజీ,గుంటు బోయిన సంజీవ్ యాదవ్,పిళ్ళా రమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే శుక్రవారం ఉదయం 5 వార్డ్ వైసీపీ అభ్యర్థిగా పోతిన సంధ్య లావణ్య జోన్ 1 కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను పూర్తి చేసారు వీరి వెంట పోతిన హనుమంతురావు,పోతిన రఘు,పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.



*94వ వార్డు జనసేన అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు జనసేన కార్యకర్తలతో తరలి వెళుతున్న ఎస్ఎస్ఎస్ రమేష్. చిత్రంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.*

### ఎన్నికల పోలింగ్ నిర్వహణకు నియమించిన పోలింగ్ అధికారులు

# శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలి

**జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి**




పెద్దాపురం : ఎన్నికల పోలింగ్ నిర్వహణకు నియమించిన పోలింగ్ అధికారులు మరియు ఇతర సిబ్బంది తప్పక శిక్షణా తరగతులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దాపురం సిటిజన్ వెల్ఫేర్ భవనంలో నిర్వహిస్తున్న పివోలు,ఏపివోల శిక్షణ తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణా తరగతులకు చాలామంది గైర్హాజరు కావడం జరిగిందని వీరిపై తప్పక ఎన్నికల కమిషన్ సూచనల మేరకు తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు, పటిష్టమైన చర్యల్లో భాగంగా వీడియో చిత్రీకరణ,వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరు భయపడనవసరం లేదని తెలిపారు. పోలింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియను చాలా జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు.గతంలో ఎన్నికలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఉపయోగించడం వలన ఈ ఎన్నికల్లో బ్యాలెట్ బాక్సులు ఉపయోగించడం కొంతమందికి ఇబ్బందికరంగా ఉంటుందని, దీనిని ద ృష్టిలో పెట్టుకుని రెండవ శిక్షణా తరగతులలో బ్యాలెట్ బాక్సులు ఉపయోగించడంపై ప్రయోగాత్మకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు వినియోగించుకుంటారని, పోలింగ్ అధికారులు రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఎన్నికల నిర్వహణ నియమావళి పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలని అన్నారు.

ఈ శిక్షణ తరగతుల వలన పోలింగ్ ప్రక్రియలో అనుమానాలు పూర్తిస్థాయిలో నివ ృత్తి అవుతాయని తెలిపారు. పోలింగ్ అధికారులు నిష్పక్ష పాతంగా తమ విధులు నిర్వర్తించి పోలింగ్ ప్రక్రియ విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్య క్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ మున్సిపల్ కమి షనర్ జి.శేఖర్,పివోలు,ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.




27వ వార్డు టిడీపీ అభ్యర్థి వీరారావు (బుజ్జి) శుక్రవారం భారీ ర్యాలీగా తరలివెళ్లి తన అనుచరగణంతో నామినేషన్ దాఖలు చేశారు.

# 72 వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బచ్చల త్రిమూర్తి



గాజువాక:గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా 72 వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బచ్చల త్రిమూర్తులు శుక్రవారం జోనల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా చిన గంట్యాడ లో వెలసిన శ్రీ పైడితల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం పాత గాజువాక కూడలి వైపు చిన గంట్యాడ, చైతన్య నగర్, కనితి రోడ్డు. జగ్గు జంక్షన్ మీదిగా సుమారుగా 400 మంది తో భారీ ఊరేగింపుతో జోనల్ కార్యాలయం సమీపంలో చేరి, త్రిమూర్తులు దంపతులాతోవెళ్లి జోనల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుతంత్ర రాజకీయాలకు అతీతంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు తెలియజేశారు.

గత 20 సంవత్సరాలుగా వివిధ పార్టీల ద్వారా ప్రజలకు అనేక రకాల సహాయ సహకారాలు అందించినట్లు వెల్లడించారు. ముఖ్యముగా 72 వార్డు ప్రజలు కోరికపై తాము ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.నామినేషన్ కి నాకు సహకరించిన నా కార్యకర్తలకు, నా అభిమానులకు. బంధుమిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ విధముగా, ఈనెల 23న జరగబ్ ఎన్నికల్లో కూడా నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మరిడి రాజు, నాయుడు, శ్రీను. జగన్నాథం, కొణతాల నాయుడు. రమణమ్మ, పరదేశి మరియు అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండపాల గ్రామంలో ఎస్సై పర్యటన



గొలుగొండ : మండలంలోని గుండుపాల గ్రామంలో గొలుగొండ ఎస్సై నారాయణరావు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఉన్న సమస్యలు గురించి గ్రామ పెద్దలతో సమావేశం చేయడం జరిగింది. అలాగే త్వరలో జరిగే ఎన్నికలు గురించి చర్చిడం జరిగింది. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జాగు రామకృష్ణ, మర్రి శివరాజ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ కె.సత్యనారాయణ, డి.లోవరాజు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కరోనా సోకకుండా హోమియో మందులు పంపిణీ



గొలుగొండ : ఆర్ఎంపి వైద్యుల ఆధ్వర్యంలో కరోన వైరస్ శుక్రవారం హైస్కూల్‌లో కరోనా వైరస్ పై అవగాహన కల్పించి 300 మందికి హోమియో మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ఎంపి వైద్యుల సంఘం విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్, గొలుగొండ మండల అధ్యక్షులు రామదాసు, కమిటీ సభ్యులు రాము, రమణ, నాగలక్ష్మి, వెంకట్రావు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని మానసకు సీసీఆర్‌టీ అవార్డు



ఎన్ఎడిః ఎన్ఏడీ కేంద్రీయ విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న కె. మానసకి చిత్రలేఖనంలో ప్రతిష్ఠాకరమైన సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సి సి ఆర్ టి) న్యూ ఢిల్లి అవార్డు లభించినది.

మూడు దశలుగా సాగే ఈ పోటీ విద్యాలయ స్థాయిలో జనవరి 2019, 29.05.2019 న రీజినల్ సిసి ఆర్ టి సెంటర్ హైటెక్ సిటీ హైదరాబాద్ లోను ఫైనల్ సెలక్షన్ జనవరి 2020 లో న్యూ ఢిల్లి ద్వారకా లో జరగగా తాను చిత్రించిన దీపావళి పండుగ పెయింటింగ్ కు చిత్రలేఖనం విభాగంలో కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్షిప్ స్కీం (సి.టి.ఎస్.ఎస్) ద్వారా మానస ఎంపిక కాగా .ఈ అవార్డు క్రింద మానసకు 2020 జనవరి నుండి తన మూడవ సంవత్సరం డిగ్రీ వరకు ప్రతి సంవత్సరం రూ 12600 లను అందజేస్తూ , చిత్రలేఖనం లో తనకు ప్రత్యేక శిక్షణను ఏర్పాటు చేస్తారు . 10 నుండి 14 సంవత్సరంల కాల వ్యవధిలో నున్న ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చెయ్యటంతో బాటు, జాతీయ స్థాయి సి సి ఆర్ టి చిత్ర లేఖన వర్క్ షాప్ కమ్ ప్రదర్శన లో పాల్గొనే అర్హతను, అవకాశాన్ని కల్పిస్తారు.

విద్యాలయ ఆర్ట్ టీచర్ బి.శశిభూషణ రావు ప్రత్యేక శిక్షణలో ఇప్పటి వరకు 700 వరకు పెన్సిల్ స్కెచ్‌లు, 200 పైగా కలర్ స్కెచ్‌లు, 100 పోస్టర్ గ్రీటింగ్స్ వేయగల్గిన మానస ప్రతిభను గుర్తిస్తూ విద్యాలయం 2020 ఫిబ్రవరి 28న అవుట్ స్టాండింగ్ అవార్డుతో సత్కరించారు.

2019 జనవరిలో శ్రీదర్శిని కలై కోదం, చెన్నై వారు శాతవాహన అవార్డుతోనూ. 2019 ఫిబ్రవరిలో విశ్వకళా దర్శిని ఎడ్యుకేషనల్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, రాజమండ్రి వారు జరిపిన 10వ జాతీయ బాలబాలికల చిత్ర కళా ప్రదర్శనలో జాతీయ కళారంజన్ అవార్డును బహుకరించారు. పెన్సిల్ బేస్మెంట్ లైన్ అవసరం లేకుండా కుంచే మరియు రంగులను ఉపయోగించి డైరెక్ట్‌గ చిత్రాలని చిత్రించగలిగిన ఈ చిన్నారి వివిధ సంస్థల జాతీయ స్థాయి బాల బాలికల చిత్ర లేఖనం పోటీల్లో కోన సీమ చిత్ర కళా పరిషత్ అమలాపురం, చైల్డ్ ఆర్ట్స్ అకాడమీ విజయవాడ, విశ్వకళాదర్శిని భగీరథీ ఆర్ట్స్ ఫౌండేషన్- రాజమండ్రి , ప్రతాప్ ఇన్స్టిట్యూషన్ - హైదరాబాద్ మొదలగు సంస్థల పోటిలనందు 15 వరకు బంగారు పతకాలు మరియు 20కి పైగా ఇతర బహుమతులు లభించగా రాష్ట్ర స్థాయి పోటీలనందు 5 బహుమతులు, జిల్లా మరియు నగర స్థాయి పోటిలనందు 15 వరకు వివిధ బహుమతులు లభించాయి. తల్లి దండ్రులు కె రమణ రజక వృత్తి.. కాగా తల్లి కె కృష్ణమ్మా (గృహిణి)ల ప్రోత్సాహంతో తన 7వ ఏట నుంచి చిత్ర కళపై మక్కువ పెంచుకున్న మానస కేమిలిన్ అండ్ కోకియా కలర్ మెటీరియల్ డివిజన్- ముంబై వారు నిర్వహించిన పెయింటింగ్ వర్క్ షాప్ మరియు చిత్రకళా ప్రదర్శన నందు 3 పర్యాయాలు పాల్గొని పలువుర ప్రశంసలందుకొంది. ప్రతిష్ఠాకరమైన సి సి ఆర్ టి అవార్డు పొందిన మన మానసను తన తల్లి దండ్రులను మరియు శిక్షణ నిచ్చిన ఆర్ట్స్ టీచర్ బి. శశిభూషణరావు లను విద్యాలయ చైర్మన్ ప్రకాష్ ఉపాధ్యాయ, సిజిఎం - ఎం ఏడి ప్రిన్సిపాల్ ఎస్. ఆదిశేషశర్మలు అభినందించారు.





**FINANCE**
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

**బిజినెస్ ఆఫర్**
అవగాహన కోసం రాజమండ్రి వచ్చి రూ.1650లతో కొన్నవారికి, కొనిపించిన వారికి బహులాభాల అపూర్వ అవకాశం.
9393068546, 6300172408

**EDUCATION**
PASS GUARANTEE COACHING
(For Discontinued Candidates)
BA/B.Com/B.Sc
MA/M.Com/M.Sc
Dip/B.Tech/Inter/10th
98662 27171
98487 21118

## పెద్దాపురం పురపాలక సంఘం ఎన్నికలకు 154 నామినేషన్లు

పెద్దాపురం : పెద్దాపురం పురపాలక సంఘంనకు జరుగుతున్న ఎన్నికలకు 11,12,13 తేదీలలో 29వార్డులకు గాను 154 నామినేషన్లు దాఖలు అయినట్లు కమిషనర్ శేఖర్ తెలిపారు. పార్టీల వారీగా బీజేపీ-5, సీపీయం-8, కాంగ్రెస్-2, టీడీపీ-56, వైసీపీ-58, జనసేన-12, స్వతంత్రులు-13 మొత్తం 154 నామినేషన్లు దాఖలు అయినట్లు పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ శేఖర్ తెలిపారు.

## పరవాడలో పైలా ప్రచారము ప్రారంభం



పరవాడ:మండలకేంద్రమైన పరవాడ కోలనీలో శుక్రవారము పరవాడ ఎంపిటిసి2 వైసిపి అభ్యర్ధి పైలశ్రీనువాసురావు ప్రచారాన్ని ప్రారంభించారు.అయన ఇంటింటికివెళ్ళి వైసిపి ప్రభుత్వము చేపడతున్నాఅభివ ృద్ధి పదకాలును ప్రజలుకు వివరించారు. అనంతరము అయన తమఒటును ప్యాన్ గుర్తుపై వేసి అత్యదిక మెజార్టితో గెలిపించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ చుక్కరామునాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు సిరపురపు అప్పలనాయుడు, పైల టివి అప్పారావు అదికసంఖ్యలో కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



**మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మన్యాల శ్రీనివాస్ శుక్రవారం 29వవార్డు వైయస్ఆర్ పార్టీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.**



**38వవార్డు వైయస్ఆర్ పార్టీ రెబల్ అభ్యర్థి బెహరా వెంకటరత్నం నామినేషన్ దాఖలు చేశారు.**

## ఈనెల 15న
## రాజాం రచయితల వేదిక సమావేశం

రాజాం : ఈ నెల 15 ఆదివారం ఉదయం 9-30 గంటలకు రాజాం రచయితలవేదిక సమావేశం జరుగుతుందని వేదిక నిర్వాహకుడు గారరంగనాథం తెలిపారు. స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో జరుగనున్న సమావేశంలో ప్రముఖసాహితీవేత్త రాంబారికి రవితేజ 'ధిక్కారస్వరం-కలేకూరి కవిత' అనే అంశంపై ముఖ్య ప్రసంగం చేస్తారు.సభ్యులు స్వీయరచనలు వినిపిస్తారని అన్నారు. కవులు,రచయితలు, సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు అందరూ హాజరు కావాలని రంగనాథం కోరారు.

## హిమోఫీలియా బాధితులకు
## ఉచిత రక్త, వైద్యపరీక్షలు

విశాఖపట్నం : ఈ నెల 15వ తేదీ ఆదివారం ఉదయం 11 గం॥ల నుండి మధ్యాహ్నం 1గంట వరకు దసపల్లా హిల్స్, రోడ్ నెం.1లో గల గాంధీ కమ్యూనిటీ హాల్‌లో డా॥వి. చంద్రశేఖరమ్ పర్యవేక్షణలో హిమోఫీలియా బాధితులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడును. వైద్య పరీక్షల అనంతరం రక్త నమూనాలను వుత్తరప్రదేశ్‌లో లక్నోలోని కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్శిటికి పరీక్షల నిమిత్తం పంపించబడును. హిమోఫీలియా అనేది భయంకరమైన జన్యుపరమైన రక్త సంబంధ వ్యాధి. రక్తాన్ని గడ్డ కట్టించే ఒక ఫ్యాక్టర్ లోపం వల్ల గాయమైనప్పుడు రక్తం ఎప్పుడు స్రవిస్తూనే ఉంటుంది. ప్రపంచంలో దీనికి శాశ్వత చికిత్స లేదు. వేల రూపాయల ఖరీదైన ఫ్యాక్టర్ ఇంజక్షన్ మాత్రమే తాత్కాలిక ఉపశమనం. శరీర తత్వం కారణంగా కొందరికి ఈ ఫ్యాక్టర్ ఇంజక్షన్ పని చేయదు. అటువంటి వారిని గుర్తించి తగిన చికిత్స అందించుటకై ఈ రక్త పరీక్షలు నిర్వహించబడుతున్నాయి.

# శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదాభివందన కార్యక్రమం




విశాఖపట్నం : స్థానిక రామ్ నగర్ శ్రీ చైతన్య పాఠశాల నందు ఫ్యామిలీ ప్యారడైస్ (కుటుంబమే స్వర్గము) అనే కార్యక్రమము ద్వారా తల్లిదండ్రుల ప్రాముఖ్యత గురించి విద్యార్థులు వారికి పాదాభి వందనం చేసే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో 8వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదాలు కడిగి వారి ఆశీర్వాదములు తీసుకున్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు భాను గణేష్ మాట్లాడుతూ విద్యార్థు లకు తల్లిదండ్రులపై ప్రేమ అభిమానం ఉండాలని, వారు చెప్పిన మాటలను విని భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని, తద్వారా ఇతర విద్యార్థులకు మార్గదర్శకము కావాలని తెలిపారు. తరువాత విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇటువంటి కార్య క్రమమును నిర్వహించడం వలన విద్యార్థులలో తల్లిదండ్రులపై అభిమానము, ఆప్యాయతలతో చక్కని క్రమశిక్షణ అలవరు తుందని తెలిపారు. ఈ కార్యక్రమము నిర్వహించిన పాఠ శాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీచైతన్య పాఠ శాల ఎ.జి.ఎం. సురేష్, ఆర్.ఐ.అశిబాబు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

# అనంతగిరిలో కొనసాగుతున్న ఎన్నికల ఉత్కంఠ

అనంతగిరి : మండలంలో ఇంకా ఎన్నికల ఉత్కంఠ కొనసాగుతోంది. మండల పరిషత్ ప్రాదేశిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ నామినేషన్లు పరిశీలన కార్యక్రమం ఇప్పటికే పూర్తయింది మండలంలో లో ఎంపీటీసీలకు 88 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ప్రస్తుతం అం 83 మంది మిగిలి నట్లుగా అధికారులు ప్రకటించారు. శుక్రవారం వరకు నామి నేషన్ల ఉపసంహరణకు గడువు ఉండగా ఎవరి పోటీలో ఉంటారు ఎవరు ఉండరు అనే దానిపై శుక్రవారం స్పష్టత వచ్చేం దుకు అవకాశం ఉంది అయితే ఆయా పార్టీల నుంచి నేటి వరకు పూర్తిస్థాయిలో అభ్యర్థులకు ఏ పార్టీ కూడా ప్రకటించలేదు 14 ప్రాదేశిక నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు 13 చోట్ల 29 మంది నామినేషన్లు వేశారు సిపిఎం అభ్యర్థులు నాలుగు చోట్ల వైకాపా అభ్యర్థులు 14 ప్రాదేశిక నియోజకవర్గాలకు 42 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు వీరు ఎవరి పోటీలో ఉంటారు అనే దానిపై స్పష్టత రాలేదు మరోవైపు ఇప్పటికీ మండల పరిషత్ కార్యాలయంలో సిపిఎం నుంచి మూడు తెలుగుదేశం పార్టీ నుంచి నాలుగు వైకాపా పార్టీ నుంచి ఐదు కాంగ్రెస్ పార్టీ నుంచి 1 బి ఫారంలు అందినట్టు గా అధికారులు తెలిపారు వీటిని మినహాయించగా మిగతా చోట్ల అభ్యర్థులు ఎవరు అనేదానిపై నేటి వరకు ఆయా పార్టీలు స్పష్టత ఇవ్వడం లేదు తెలుగుదేశం పార్టీ నుంచి పెద్దగా రెబల్స్ బెడద లేనప్పటికీ వైకాపా నుంచి టిక్కెట్లు ఆశిస్తున్న ఆశావహులు అధికంగానే ఉన్నారు వీరిలో బి ఫారం లు ఎవరకి అందుతాయి అనే దానిపై ఉత్కంఠ కొనసాగుతుండగా ఆయా పార్టీలు కూడా రావలసిన బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం నేటికీ అభ్యర్థులు ఖరారు కాని చోట్ల టిక్కెట్లు ఆశిస్తున్న ఆయా పార్టీల ఆశావహులు పెద్ద చట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

రెండు ప్రధాన పార్టీల నుంచి టిక్కెట్లు ఆశిస్తున్న వారిలో కొందరు మాత్రమే స్వతంత్ర కొనసాగు తామని అంటున్నారు. అటువంటివారిని బుజ్జగించే పనిలో ఆయా పార్టీల ముఖ్య నాయకులు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈరోజుతో పోటీలో ఎవరు ఉంటారు అనేదానిపై స్పష్టత రానుంది.

# భక్తి, శ్రద్ధలతో లక్ష్మీగణపతి హెూమం



**లక్ష్మీగణపతి హెూమ పూజలో పాల్గొన్న భక్తులు**

చోడవరం : పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సంకటహర చతుర్థి సందర్భంగా లక్ష్మీ గణపతి హెూమ కార్యక్రమం భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో అర్చకులు వెంకటరావు, శ్రీనివాస్ తది తరులు పాల్గొని హెూమ పూజ నిర్వహించారు.

అనంతరం కార్యసిద్ధి విఘ్నేశ్వరస్వామికి విశేష పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. హెూమ పూజలో పాల్గొన్న భక్తులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వ హించారు. దేవా దాయశాఖ కార్య నిర్వహణాధికారి ఎస్.వి.వి.సత్య నారాయణ మూర్తి, సంఘ సభ్యులు, సేవకులు తది తరులు పాల్గొన్నారు.

# భీమిలీ జోన్ పరిధిలో చివరి రోజు 25 నామినేషన్‌లు



భీమునిపట్నం : భీమిలీ జోన్ పరిధిలో నాలుగు వార్డులకు గానూ శుక్రవారం కి 25 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం నాడు, ఒకటవ వార్డుకు గాను వైకాపా నుండి అక్కరమాని పద్మావతి, టిడిపి నుండి.పిట్టా శ్రీదేవి, కాంగ్రెస్ నుండి వి.వి.ఎస్. ఎన్.మణి, సీపీఎం నుండి...

చింతపల్లి అప్పయ్యమ్మ, నామి నేషన్లు దాఖలు చేయగా, రెండవ వార్డుకు గానూ టిడిపి నుండి గాడు. చిన్ని కుమారి లక్ష్మి, కాంగ్రెస్ నుండి రాంబుభుక్త భూలక్ష్మి, నిమ్మ కాయల అమ్మాజీ, ఇండిపెండెంట్ చిల్ల నందకుమారి, నామినేషన్ దాఖలు చేశారు. అలాగే 3వ వార్డుకు గాను, గంటా అప్పలకొండ టీడీపీ నుండి, బిజేపి నుండి కంటుభుక్త. సునీత, తెడ్డు అరుణశ్రీ కాంగ్రెస్ నుండి, 4వ వార్డుకు గాను వైసిపి నుండి డి ఏడు కొండలరావు, టీడీపీ నుండి గరికిన సుధ, బీజేపీ జనసేన అభ్యర్థి దోని నాగరాజు, నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్ని కల రిటర్నింగ్ అధికారి త్రినాధస్వామి, సహాయ రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసరావులు నామినేషన్ పత్రాలు స్వీకరించారు.మొత్తం 25 నామినేషన్లు వేశారు.

# వైసీపీనుండి ఇల్లపు, టీడీపీ నుండి బలిరెడ్డి నామినేషన్లు



పరవాడ : జివియంసి పరిధిలో 85వార్డు వైసిపి కార్పోరేటర్ అభ్యర్థిగా ఇల్లపు ప్రసాద్ సతీమణి ఇల్లపు వరలక్ష్మి, టిడిపినుండి బలిరెడ్డి నాగేశ్వరావు సతీమణి బలిరెడ్డి పద్మావతి శుక్రవారము నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మరియు టీడీపీ అభిమానులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి ఎన్నికల్లో 44వ వార్డులో
# జనసేన, బీజేపీల అభ్యర్థి కృష్ణరామరాజు నామినేషన్

విశాఖ : నేడు జనసేన, బిజెపి నాయకులు ఆధ్వర్యంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ నామినేషన్ కు వెళ్లే ముందు ర్యాలీలో జనసేన నాయకులు, అకయపాలెం బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణరామరాజు మాట్లాడుతూ... తాను అక్కయ్యపాలెం పరిధిలో 20 సం.ల నుండి ప్రజలు కూడా జనసేన నే కోరు కుంటున్నట్లు, బి.కృష్ణరామరాజు సదా జనసైనికులు తోడుగా ఉంటానని, సమస్యలు పై పోరాటం చేస్తానని, అక్కయ్య పాలెం పరిసర ప్రాంతాల్లో యువత ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసేన కార్యకర్తలు, భారీగా పాల్గొన్నారు.



# సమస్యాత్మక కేంద్రాలపై నిఘా
## అనంతగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఐ.సుధాకర్

అనంతగిరి : మండలంలో ప్రదేశిక ఎన్నికల జరుగుతున్న కేంద్రాల్లో పంచాయతీల్లో సమస్యాత్మక కేంద్రాలను గుర్తించామని అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి ఇప్పటికీ అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు బైండోవర్లు ఇప్పటకే పెట్టామన్నారు. మద్యం ఎవరు అమ్మినా కేసులు పెడతామని తెలిపారు ఆయా గ్రామాల్లో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు ఎన్నికల వేళ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని పార్టీల నాయకులు ఎన్నికలు సక్రమంగా జరగడానికి సహకరించాలని అనంతగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఐ.సుధాకర్ తెలిపారు.

# కొత్తమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.8.69 లక్షలు



భీమునిపట్నం : సంగివలస లో ఉన్న కొత్తమ్మ తల్లి హుండీ ఆదాయం 70 రోజులకు రూ. 8,69,713 వచ్చినట్లు ఆలయ ఇన్చార్జ్ ఈ.వో ఎం.శ్రీధర్ తెలిపారు. ఈ ఏడాది జనవరి 1నుంచి మార్చి 10 వరకూ 70రోజులకు రూ. 8,69,713 వచ్చినట్లు తెలిపారు. ఈ ఆదాయ లెక్కింపు కార్యక్రమంలో విశాఖ నగరానికి చెందిన శ్రీహరి సేవాసమితి సభ్యులు ఆలయ సిబ్బంది తాటికొండ రాంబాబు,కోరాడ శ్రీను,మద్ది అప్పలరెడ్డి లు పాల్గొన్నారని చెప్పారు.

## 79వార్డు టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా
# రౌతు నామినేషన్



పరవాడ : మాజీమంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి, గాజువాకమాజీ శాసనసభ్యులు పల్లాశ్రీనువాసురావు అశీస్సులుతో జివిఎమ్‌సి పరిధి 79వవార్డు టిడిపి కార్పోరేటర్ అభ్యర్దిగా రౌతు శ్రీనివాసురావు శనివారము గాజువాక జోనల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసారు. ఈ కార్యక్రమంలో 79 వ వార్డు నాయకులు కరణం సత్యారావు , మామిడి నాయుడు, ఎర్ర కోటేశ్వరరావు, సింగిడి సింహాచలం మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరోనా వైరస్ నివారణ పై
# అవగాహన కార్యక్రమం



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం మార్చి 4వతేదీన కోవిడ్ - 19 కరోనా వైరస్ యొక్క పరిస్థితిని ఆలోచించి ముందస్తు చర్యగా రవణా శాఖ మరియు ఎ.పిఎస్.ఆర్.టి.సి.కి ఉత్తర్వులు జారీ చేసియున్నారు. శుక్రవారం పైన తెలిపిన కరోనా వైరస్ నివారణ చర్యలలో భాగంగా జిల్లాలో ఉన్న ప్రైవేటు బస్సులు మరియు ఆటో రిక్షా యునియనియన్ల నాయకులు మరియు ఒనర్లతో సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశములో డి.టి.సి జి.సి. రాజరత్నం మాట్లాడుతూ ప్రతి ఒక్క బస్సుల యాజమాన్యం కూడా బస్సుల లో రోజుకొకసారైనా సోడియం హైపోక్లోరైట్ సొల్యుషనును ప్రతి బస్సులోను స్పే చేయాలని, పరిశుభ్రంగా ఉంచాలని, అలగే బస్సులో ప్రయాణించే ప్రయాణీకుల జాబితా వారి పేర్లు వారి యొక్క ఫోను నెంబర్లు తప్పక నమోదు చేసి రికార్డు ఉంచాలని తెలియజేశారు. అలానే ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, అంతేకాకుండా ప్రతి రోజు వాహనాన్ని సోడియం హైపోక్లోరైట్ సొల్యుషనునుఉపయోగించి శుభ్రపర్చాలని తెలియజేశారు. ప్రైవేటు బస్సు ఓనర్లు మరియు ఆటో యూనియన్లు ప్రతినిధులు ఈ విషయం పై మిగతా డ్రైవర్లకు మరియు ఓనర్లకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# విశ్వ బ్రాహ్మణులకు అన్నిరకాలుగా అండగా ఉంటా

## సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



విశ్వ బ్రాహ్మణుల సన్మాన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : కుల వృత్తులకు జీవంపోసి సమాజాభివృద్ధికి తమ వంతు సహాయ సహాకారాలు అందిస్తున్న విశ్వ బ్రాహ్మణు లకు వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి అండదండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. పట్టణం లోని పెద బజారులో గల కామాక్షి కళ్యాణ మండపంలో విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు ఎమ్మెల్యే సన్మాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణులలో కుల వృత్తులు చేస్తున్న 50 ఏళ్ళు నిండిన వారికి పించను మంజూరు చేయడంతో పాటు, అసంపూర్తిగా ఉన్న కామాక్షమ్మ ఆలయం, కళ్యాణ మండపం నిర్మాణంకు తన వంతు సహాయ సహాకారాలను అందిస్తామన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ వి.సత్యనారాయణ, అధ్యక్షులు పి.జగదీశ్వరరావు, జ్యోతుల రమేష్ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు.

**త్వరలోనే సినీ నటుడు బ్రహ్మానందంకు సన్మాన కార్యక్రమం:**

సినీ ప్రపంచంలో హాస్యనటునిగా సుస్థిర స్థానం సంపాదించుకుని, గిన్నీస్ రికార్డు సాధించినతెలుగు వెండి తెర హాస్య నటుడు బ్రహ్మానందంను చోడవరం పట్టణంలో ఘనంగా సన్మానించనున్నట్లు ఎమ్మెల్యే ధర్మశ్రీ అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందంకు సభ నుంచే ఫోన్ చేసి చోడవరం సన్మాన సభకు రావాలని బ్రహ్మానందంను కోరగా సమ్మతించారు.

విశ్వ బ్రహ్మణులతో కలసి ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఎవరైనా ఇబ్బందులు పెడితే ధైర్యంగా ఫిర్యాదు చేయండి

**మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు - గూనూరు వరలక్ష్మి**



చోడవరం : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల బిల్లుల మంజూరుకు ఎవరైనా ఇబ్బందులు పెడితే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని భోజన పథకం నిర్వాహకుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి అన్నారు. చోడవరం బాలికోన్నత పాఠశాల హెచ్.ఎం.కృష్ణ కుమారి మధ్యాహ్న భోజన పథకం నిర్వాకుల నుంచి లంచం తీసకుంటూ పట్టు పడటంపై హర్షం వ్యక్తం చేశారు. భోజన పథకం కార్మికులు ఇప్పటికే చాలీచాలని జీతంతో, సకాలంలో బిల్లులు మంజూరుకాక ఆర్థికంగా ఇబ్బందులు పడు తుండగా, కొన్ని పాఠశాలల్లో భోజన పథకం కార్మికులను లంచాల ఇవ్వాలని వేధిస్తు న్నారని, అలాంటి వారిపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని కార్మికులకు ఈ సందర్భంగా పిలపు నిచ్చారు.



ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి

# బాబ్జీ ప్రసాద్ చాపకి డాక్టరేట్

బాబ్జీ ప్రసాద్ చాప, సన్ ఆఫ్ సూర్యమ్‌కి డాక్టరేట్ లభించింది. ఆచార్య జి.శశిభూషణరావు పర్యవేక్షణలో 'స్పెక్ట్రమ్ అండ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంప్రూవ్‌మెంట్ ఆల్‌గాంథమ్స్ ఫర్ 5జి సెల్యూవార్ నెట్‌వర్క్స్' అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ లభించింది.

ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద్‌రెడ్డి డాక్టరేట్ పట్టాను బాబ్జీ ప్రసాద్‌కి అందజేసి అభినందించారు. హరిత కమ్యూనికేషన్ వాతావరణాన్ని సాధించటానికి శక్తి వినియోగాన్ని ఎంత సమర్ధవంతంగా తగ్గించవచ్చు.

మరియు పరిసరాల్లో ఉపయోగించని స్పెక్ట్రంను సమర్ధ వంతంగా గ్రహించడం ద్వారా తరువాత తరం వైర్‌లెస్ కమ్యూనికేషన్లలో ఈ పరిశోధన ఎంతగానో ఉపయోగ పడుతుంది.

# 12వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్ష



యానాం : యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఆర్ఎంఎం సిబ్బంది చేపట్టిన రిలే నిరాహారదీక్ష శుక్రవారం 12వరోజుకి చేరుకుంది. స్థానిక జెండా స్థంభం వద్ద సిబ్బంది ఉదయం నుండి సాయంత్రం వరకు దీక్ష చేస్తున్నారు. కేంద్రపాలితమైన పుదుచ్చేరి ప్రభుత్వం ఎన్ఆర్‌హెచ్ఎం సమస్యల పరిష్కారం చేయకుండా ప్రభుత్వ కాల యాపన చేస్తూందన్నారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా 20 సంవత్సరాల సర్వీస్ ఉన్నప్పటికీ రెగ్యులర్ రెగ్యుల రైజేషన్ చేయక పోవ టంతో ఉద్యోగులు అందరు పాండి చ్చేరి రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున విషయం తెలిసిందే శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా చైర్మన్ ఎం.వరలక్ష్మి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్. సంఘీభావం తెలిపారు. కార్మికులు ఉద్యోగులు వారి సమస్య లపై పోరాటాల తోనే ఫలితాలు సాధించుకోగలమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టుని గౌరవించ కుండా సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదన్నారు. ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ గానే విధులు కొనసాగి స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రెగ్యులర్ ఉద్యోగులు తో పాటు సమాన పని చేస్తున్నప్పటికీ జీతం విషయంలో వ్యత్యాసం చూపిస్తున్నారని. ఇది సుప్రీంకోర్టు ఉల్లం ఘనే అవుతుందని అన్నారు. ఎన్ఆర్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పుదుచ్చేరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మిడ్డేమిల్ కార్మికుల తొలగించడంపై మాకు సంబంధంలేదు



మాట్లాడుతున్న పేరెంట్స్ కమిటీ చైర్మన్ అప్పలనాయుడు

గొలుగొండ : తొలగించిన మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులైన పి.జ్యోతి, సిహెచ్. సత్యవతిలను తొలగించడంలో పేరెంట్స్ కమిటీకి ఎటువంటి సంబంధం లేదని, కావాలని సదరు సభ్యులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కేడిపేట జెడ్‌పిహెచ్ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ బోళెం అప్పలనాయుడు (జమీలు) కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ తమపై చేసిన తప్పుడు ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదన్నారు. గత కొన్ని సంవత్స రాలుగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేసిన ఆరోపణలన్నిటినీ పరిగణ లోనికి తీసుకొని పాఠశాలలో చదువుతున్న సుమారు 750 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు బహిరంగ సమావేశం ఏర్పాటు చేసి ఎంఇఒ సమక్షంలో అభిప్రాయాలను సేకరించిన తర్వాత అధికారులే నిర్ణయం తీసుకోవడం జరిగిందే తప్పా, వేరే ఉద్దేశ్యంతో ఏ ఒక్కరో ఇద్దరో తీసుకున్న నిర్ణయం కాదని, దానికి సంబంధించిన మండల అధికారులు కమిటీ నివేదిక, అభిప్రాయ సేకరణ చేసినప్పుడు తీసిన ఆడియో, వీడియో ఆధారాలు అన్నీ మావద్ద కలవని తెలియజేశారు.

కావున పై విషయాలను తమ విజ్ఞతతో గమనించి, నిరాధారమైన తప్పుడు ఆరోపణలను చేయవద్దని పేరెంట్స్ కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శెట్టి వెంకటరమణ, చిన్నమ్మలు, సగరపు సత్యనారాయణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రెబల్ అభ్యర్ది శాంతి విత్ డ్రా

పరవాడ: పరవాడ మండలం వెన్నలపాలెం పంచాయతీ ఎంపీటీసీ వైఎస్సార్ పార్టీ రెబెల్ అభ్యర్థి వెన్నెల శాంతి పార్టీ పెద్దలు రాష్ట్రా సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు ,జెడ్పీటీసీ అభ్యర్థి పీ.ఎస్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు సిరిపురపు అప్పల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కరాము నాయుడు సమక్షంలో తన నామినేషన్ విత్ డ్రా చేసికొని సహాయ ఎన్నికల అధికారి కామేశ్వరవు, పద్మజ గార్ల నామినేషన్ ఉపసంహరణ పత్రాన్ని శుక్రవారము అందజేసారు. ఈ కార్యక్రమంలో వెన్నెల పాలెం వైఎస్సార్కాంగ్రెస్ నాయకులు వెన్నెల సన్యాసిరావు, జూనియర్ అప్పలనాయుడు, వెన్నెల ఇంజినీర్ అప్పారావు, వెన్నెల పెద్దింటి అప్పలనాయుడు, వెన్నెల నరసింగరావు, బొబ్బిలి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో అట్టహాసంగా అభ్యర్ధుల నామినేషన్లు



నామినేషన్ దాఖలు చేస్తున్న పీలా లక్ష్మీసౌజన్య (81వవార్డు వైసీపీ)



నామినేషన్ దాఖలు చేస్తున్న కొణతాల నీలిమ (80వవార్డు వైసీపీ)



నామినేషన్ దాఖలు చేస్తున్న పలకా యశోధ (84వవార్డు వైసీపీ)



నామినేషన్ దాఖలు చేస్తున్న మందపాటి సునీత (82వవార్డు వైసీపీ)



నామినేషన్ దాఖలు చేస్తున్న జాజుల ప్రసన్నలక్ష్మి(83వవార్డు వైసీపీ)



నామినేషన్ దాఖలు చేస్తున్న కొణతాల అరుణ (81వవార్డు బీజేపీ)

అనకాపల్లి : అనకాపల్లి జోన్ పరిధిలో కార్పోరేటర్ల నామినేషన్ శుక్రవారం ఆఖరి రోజు కావడంతో పెద్ద ఎత్తున అభ్యర్ధులు అనకాపల్లి జీవిఎంసీ జోనల్ కార్యాలయానికి తరలివచ్చి ధరఖాస్తులు దాఖలు చేసారు. తెలుగుదేశం, వైసీపీ, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బిజేపీ జనసేన. కూటమి అభ్యర్దులు తోపాటు, పలువురు ఇండిపెండెంట్ అభ్యర్ధులు నామినేషన్లను రిటర్నింగ్ అధికారికి అందజేసారు. వైసీపీ అభ్యర్ధుల జాబితా గురువారం సాయంత్రం విడుదల చేసింది. 80 నుండి కొణతాల నీలిమ, 81 నుండి పీలా లక్ష్మి సౌజన్య, 82 నుండి మందపాటి సునీత, 83 నుండి జాజుల ప్రసన్న లక్ష్మి, 84 నుండి పలకా యశోధలను ఖరారు చేయడంతో వారంత ఊరేగింపుగా శుక్రవారం జీవిఎంసీ కార్యాలయానికి తరలి వచ్చి నామినేషన్లు దాఖలు చేసారు. వీరితో పాటు అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి శాసన సభ్యులు అమర్‌నాధ్, వైసీపీ నాయకులు దాడి రత్నాకర్, దాడి జయవీర్, దంతులూరి దిలీప్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, పలకా రవి, జాజుల రమేష్, తరలివచ్చారు. పెద్ద ఎత్తున అభిమానులు తరలిరావడంతో నెహ్రుచౌక్ ప్రాంతమంతా వైసీపీ కార్యకర్తలతో కిటకిటలాడింది. అలాగే తెలుగుదేశంపార్టీ నుండి ఇప్పటికే 80, 81 వార్డు నుండి మళ్ల కృష్ణ కుమారి, బొడ్డేడ వరలక్ష్మి, దాఖలు చేయగా మిగిలిన 82, 83, 84 వార్డుల నుండి అభ్యర్దులుగా ఖరారైన ఆళ్ల ఇందూ, శంకర్ల పద్మలత, అర్రెపు లలితలు శు క్రవారం నామినేషన్లు దాఖలు చేసారు. నామినేషన్ దాఖలు చేయడానికి వీరితో పాటు మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, బొద్దపు ప్రసాద్, ఆళ్ల రామచంద్రరావు, అర్రెపు కామేశ్వరరావు దాడి జగన్ విచ్చేసారు. అలాగే సిపిఐ నుండి కోరిబిల్లి శంకరరావు, కుమార్తె తాకాశి వెంఖటేశ్వరరావు సతీమణి నామినేషన్ దాఖలు చేసారు. కాంగ్రెస్ నుండి అయ్యార్ గంగాధర్ సతీమణి, పాటు 83వ వార్డు ఉప్పాడ తులసి నామినేషన్లు దాఖలు చేసారు. బిజేపీ నుండి కోలపర్తి శ్రీనివాసరావు సతీమణి అరుణ కుమారి 84 వార్డు నుండి నామినేషన్ దాఖలు చేసారు. అలాగే 81 వార్డు నుండి కొణతాల అప్పలరాజు, సతీమణి అరుణ నామినేషన్ అందజేసారు. జనసేన నుండి 80 వార్డు నుంచి విల్లూరి కళ్యాణి, 82 వార్డు నుంచి తాడి శాంతకుమారి, 83 వార్డు నుంచి మంగవిజయవాణి, నామినేషన్ దాఖలు చేసారు. వీరికి మద్దతుగా జనసేన నాయకులు పరుచూరి భాస్కరరావు, బిజేపీ జిల్లా అద్యక్షులు డాక్టర్ సత్యనారాయణ (విక్రమ్), కోలపర్తి శ్రీనివాసరావు, కొణతాల అప్పలరాజు, బర్నికాన రాము, దూలం గోపి, వేలం నూకరాజు, విచ్చేసారు. సిపిఎం, సిపిఐ, నాయకులు కూడా వారి కుటుంబ సభ్యులచేత నామినేషన్లను దాఖలు చేయించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సిఐ భాస్కరరావు ఆద్వర్యంలో ఎస్సైలు చక్రధర్, రామకృష్ణ, రాము, స్వీటీ, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న కోలపర్తి అరుణకుమారి (84వవార్డు బీజేపీ)

## 61వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ములంపాక నాగవేణి



సింధియా/ములగాడ: జీవీయంసీ 61వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ప్రముఖ గుత్తేదారుడు, సేవతత్పరుడు ములంపాక అప్పారావు సతీమణి నాగవేణి నామినేషన్ దాఖలు చేసారు. శుక్రవారం వార్డునుంచి భారీ సంఖ్యలో జోన్-కార్యాలయానికి చేరుకొని నామినేషను దాఖలు చేసారు. ఈ సందర్బంగా నాగవేణి మాట్లాడుతూ తన కుటుంబం ఎప్పటినుంచో తెదేపాలో కొనసాగుతూ ఉన్నామని అయితే ఇప్పటివరకు ఎటువంటి పదవిని ఆశించలేదని అయితే ఇప్పుడు బిసి మహిళగా 61వ వార్డు కేటాయించడంతో తెదేపా టికెట్టు ఆశించామని అన్నారు. అయితే అధిష్ఠానం టికెట్టు కేటాయించలేదని దీంతో రెబల్ అభ్యర్థిగా ఇండిపెండింట్ గా నామినేషన్ వేసినట్లు తెలిపారు. తెదేపాలో కొనసాగుతూ పార్టీకి సేవ చేసిన తగిన గుర్తింపు ఇవ్వలేదని వాపోయారు. అయితే స్థానికులైన తమను స్థానిక ప్రజలు పోటీలో నిలబడాలని ఒత్తిడి తేవడంతో బరిలో దిగినట్లు తెలిపారు. వార్డు ప్రజలందరికీ సుపరిచితులమైన కుటుంబం మాదని తప్పకుండా వార్డు ప్రజలు గెలుపిస్తారనే నమ్మకం ఉందని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామని అవే తమ గెలుపుకు దోహద పడతాయిన అన్నారు. ఈ నెల 23వ తేదీన జరుగు ఎన్నికలలో తమకు అఖండమేజార్టీ చేకూర్చాలని అభ్యర్థి నాగవేణి ఓటర్లను కోరారు.

## టిడిపి జడ్పిటిసి అభ్యర్దిఅట్టా ప్రచారం



పరవాడ:మండలకేంద్రమైన పరవాడలో టిడిపి జడ్పిటిసి అభ్యర్ది అట్టాసన్యాశిఅప్పారావు, పరవాడ ఎంపిటిసి అభ్యర్దిలు పైలరామచంద్రరావు,తేలు చలపతిరావులు ఇంటిఇంటికి వెళ్ళి ప్రచారాలు చేపట్టారు.స్దానికఎన్నికల్లో ఒకఅవకాశము ఇవ్వండిఅని ఓటర్లును అభ్యర్దించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాదరావు, పైల సన్యాశిరావు మాష్టర్ , రెడ్డిశ్రీనువాసురావు, బండారుసత్యనారాయణ, మేడిశెట్టి అప్పారావు,పైలబుజ్జి ,పోతలబుజ్జి తథితర్లు పాల్గోన్నారు.

## మహావైకుంఠనారాయణ యాగంనిర్వహణకు రూ.లక్ష విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి సన్నిధి నుందు నిర్వహించబడుతున్న మహావైకుంఠ నారాయణ యాగం నిమిత్తం వరంగల్ కు చెందిన సంగళంపల్లి.సంపత్ కుమార్ రూ.1,00,000/- విరాళమును కార్యనిర్వహణాధికారికి ఇచ్చి శుక్రవారం శ్రీ స్వామివారి యాగం నందు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వేంద్ర. త్రినాధరావు ఘనంగా సత్కరించారు.

## వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు.

ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యహ వచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహి ంచారు. 11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్య క్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి. సత్య నారాయణ ఆద్వర్యంలో ముత్య. వెంకట్రావు, కూచిభట్ల. ప్రసాద్ మరియు వేదపండి తులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు ,ఏసి రమేష్ బాబు.ఆలయ అధికారులు,ఆలయ సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

## బ్రాహ్మణులు రాజకీయాలకు దూరం కాలేదు

కాకినాడ: రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణులు రాజకీయాలకు దూరం కాలేదని,స్థానిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని వారి పాత్ర పోషిస్తున్నారని కాకినాడ బ్రాహ్మణ సంఘం కార్యదర్శి అజ్జరపు మూర్తి స్పష్టం చేసారు.ఈనెల 25న ఉగాది వేడుకలు ఘనంగా జరుపుటకు నగర బ్రాహ్మణ సంఘం చేస్తున్న ఏర్పాట్లు గురించి చల్లావారి కళ్యాణ మండపంలో బ్రాహ్మణ సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మూర్తిపై వ్యాఖ్యలు చేసారు.

మొన్నటి ఎన్నికల్లో చాలా మంది బ్రాహ్మణులు వారికి నచ్చిన రాజకీయ పార్టీల వెనుక తిరిగారని,అయితే ఓడిపోయిన పార్టీ బ్రాహ్మణులు, గెలిచిన పార్టీ బ్రాహ్మణులు కలిసి ఐక్యమత్యంగ వున్నారన్నారు.రాజకీయాలు అనేవి వారి వ్యక్తిగతమని,వీటితో సంఘానికి సంబంధం లేదన్నారు.అందుకే మొన్నటి ఎన్నికల్లో ఏపార్టీకి తమ సంఘం మద్దతు తెలపలేదన్నారు. రాజకీయంగా బ్రాహ్మణులు ముందుకొస్తే వారికి సంఘ మద్దతు ఉంటుందని మూర్తి తెలిపారు. అధ్యక్షుడు రాయవరపు సీతారామంజనేయులు ఆధ్వర్యంలో ఉగాది రోజున జరిగే పంచాంగ శ్రవణం,నూతన పంచాంగ వితరణవంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో అయ్యగారి వెంకటేష్, సిసిఎస్.రాజు,సాయి శర్మ,వ్యాఘ్రు, కందాళ రవి, రాయవరపు ప్రభాకర్,చల్లా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు నుండి అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవంతీ జాతీయ యువజనోత్సవాలు

భీమునిపట్నం: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం, ఆదివారం అవంతీ జాతీయ యువజనోత్సవాలు భారీగా నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నామని కళాశాల ప్రెసిడెంట్ ఎం. జ్ఞానేశ్వరి తెలియజేశారు. ఈ జాతీయ యువజనోత్సవాల కు ఉత్తరాంధ్రలోని ఉన్న అన్ని ఇంజనీరింగ్, డిగ్రీ మరియు పీజీ కళాశాల కు ఆహ్వానం అందజేశామని ఈ కార్యక్రమానికి భారతదేశ ఉన్నత న్యాయస్థానం మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె. చలమేశ్వర్ మరియు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ లో ముఖ్య అతిథులుగా పాల్గొంటారని అలాగే ఈ కార్యక్రమంలో అవంతి విద్యాసంస్థల చైర్మన్ మరియు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు యువజన శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొంటారని ఈ యువజనోత్సవాల ద్వారా విద్యార్థులకు విజ్ఞానంతో పాటు మానసిక శారీరక దారుఢ్యాన్ని నైపుణ్యాన్ని సాంస్కృతిక మరియు కళారంగాల్లో మానసిక వికాసాన్ని పెంపొందించుటకు అన్ని క్రీడా సాంస్కృతిక సంగీత నృత్యం వంటి అనేక రంగాలలో పోటీలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు ఈ అవకాశాన్ని అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎన్ వి గణేష్ మాట్లాడుతూ ఈ జాతీయ సొగసులోని అన్ని కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహిస్తున్నారని విద్యార్థులకు ఇది గొప్ప పండగని విద్యార్థులు ఎగ్జిబిషన్ స్టాల్స్ వీటి నిర్వహణ ద్వారా వారిలో నాయకత్వ లక్షణాల ను సోదర భావాన్ని మత సామరస్యాన్ని తద్వారా జాతీయ సమైక్యతను పెంపొందిస్తాయి అని తెలియజేశారు. కళాశాల జనరల్ సెక్రెటరీ ఎం ప్రియాంక మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల నుండి సుమారు 7 వేల మంది పాల్గొంటున్నారని తెలిపారు.

అందుకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ అవంతీ జాతీయ దినోత్సవాలకు ముఖ్య అతిధులుగా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ కె.రామ మోహనరావు, ఎన్.ఎస్.టి. ఎల్ డైరెక్టర్ డాక్టర్ ఓ ఆర్ నందగోపన్, డాక్టర్ జితేందర్ శర్మ లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం నందీష్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్, డైరెక్టర్ ఎ.చంద్ర శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బిహెచ్ఎంపిఏ ఆద్వర్యంలో ఉచితంగా ఆర్సెనిక్ ఆల్బమ్30 హోమియో మందులు పంపిణీ



అన్నవరం.. తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు అందరికీ ఉచితంగా ఆర్సెనిక్ ఆల్బమ్30 అను హోమియో మందులను 3 పిల్స్ చొప్పున సుమారు 200 మంది విద్యార్థులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా బిహెచ్ఎంపిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ ఆర్సెనిక్ ఆల్బమ్30 అను హోమియో పిల్స్ ను రోజుకి ఒక్క మాత్ర చొప్పున పరగడుపున వేసుకోవాలని అవి వేసుకున్న అరగంట వరకు ఏమీ తినకూడదని, కరోనా వ్యాది పట్ల అప్రమత్తముగా ఉండాలని, భయపడవలసిన అవసరం లేదని తెలిపారు.ఈ సందర్భంగా రవి మాష్టారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలందరూ తరచుగా చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని, విదేశీ యులు కానీ,ఇతర దేశాల నుండి గానీ ఎవరైనా వస్తే వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డి, ఉపాధ్యాయులు శర్మ,శారద, సీతామహాలక్ష్మి,ప్రసాద్, సుబ్రహ్మ ణ్యం,సతీష్ మరియు ఇతర ఉపాధ్యాయులతో పాటు బిహెచ్ఎంపిఏ కార్యవర్గ సభ్యులు పి.రమేష్,సతీష్,ఎమ్.దాను,యన్.శ్రీనివాన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్దానిక పోలీసు స్టేషన్ నందు ఏయస్ఐ వీరబ్బాయి గారి ఆధ్వర్యంలో స్దానిక పోలీసు సిబ్బందికి కూడా ఆర్సెనిక్ ఆల్బమ్30 హోమియో మందులను బిఎహెచ్ఎంపిఏ తరపున రాష్ట్ర కార్యదర్శి పదిలం.బెన్నబాబు పంపిణీ చేసారు.


## జోన్-5లో ముగిసిన జీవీయంసీ ఎన్నికల నామినేషన్ల పర్వం...

-అట్టహాసంగం నామినేషన్లు
-ఆసించిన వార్డోకటి......పార్టీ టికెట్టు కేటాయించిన వార్డుంకోకటి
-అంతర్మథనంలో అధికార పార్టీ అభ్యర్థులు
-అంతర్మథనంలో అధికార పార్టీ అభ్యర్థులు
-నాగిరెడ్డిపై సౌకత్ ఆలీ అనుచరులు ఆగ్రహం

గాజువాక: గ్రేటరర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వం శుక్రవారంతో ముగిసింది. నామినేషన్ల చివరి రోజు కావడంతో అటు అధికార పార్టీకి చెందిన వైకాపా వార్డు కార్పోరేటర్ అభ్యర్థులు, ఇటు ప్రతిపక్షపార్టీకి చెందిన తెదేపా వార్డు కార్పోరేటర్ అభ్యర్థులతోపాటు, జనసేనాపార్టీ, సిపిఐ, సిపియం, భాజపాతో పాటు ఇండిపెండెట్లుగా అధిక సంఖ్యలో అట్టహాసంగా భారీ ర్యాలీగా కార్యాలయానికి చేరుకొని నామినేషన్లను దాఖలు చేసారు. గాజువాక జోన్-5 కార్యాలయంలో ఉదయం నుంచే అభ్యర్థుల అనుచరులతో సందడిగా నెలకొంది. ఒక ప్రక్క పార్టీ తరుపున టికెట్లు పొందిన అభ్యర్థులు మరోప్రక్క టికెట్లు ఆశించి బంగపడి రెబల్స్‌గా అభ్యర్థులు ఒకే సారి నామినేషన్లు దాఖలు చేయడానికి రావడంతో కొంత మేర గందరగోళం నెలకొంది. మొదటినుంచి వార్డును నమ్ముకొని సేవాకార్యక్రమాలను నిర్వహించిన వార్డులో కాకుండా పక్కవార్డుకు నామినేషన్ దాఖలు చేయాలని పార్టీ టికెట్టు కేటాయించిన అధికారపార్టీ అభ్యర్థులు కొంత నిరాసగానే నామినేషన్లు దాఖలు చేసారు. పట్టు లేని వార్డులో ఓట్లు అడిగితే ఓట్లు వేసే అవకాశం లేదని దీంతో గెలుపు కన్న ఓటమిపాలవుతామని సన్నిహితులతో అభ్యర్థులు వాపోయినట్లు తెలిసింది. కావాలనే తమకు ఇలా ఇరకాటంలో పెట్టినట్లు సన్నిహితులవద్ద తమ గోడును విన్నవించుకున్నట్లు సమాచారం. నియోజకవర్గంలోని అన్ని వార్డులలో వైకాపాకి గెలుపు అవకాశం ఉన్నా అధిష్ఠానం నిర్ణయంతో కొంత నష్టం జరగవచ్చునని వైకాపా సానుభూతి పరులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. 65వ వార్డును నమ్ముకొని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించిన దొడ్డిరమణకు 76వ వార్డును కేటాయించడంపై కొంత నిరాసగా ఉన్నాట్లు సమాచారం దింతో తన భార్యను 65వ వార్డుకు రెబల్ అబ్యర్థిగా నిలబడింది. ఇక 74వ వార్డునే నమ్ముకున్న కేబుల్ మూర్తికి 65వ వార్డును కేటాయించడంపై లోలోన మంద నవ డుంతున్నట్లు తెలుస్తుంది. ఇలా చాలా వార్డులలో అభ్యర్థులను మార్చడం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎంత కష్టబడిన నష్టం జరగవచ్చుననే ఆలోచనలో అధికార పార్టీఅభ్యర్థులు ఉన్నట్లు సమాచారం. అయితే నాగిరెడ్డి మాత్రం తెలివిగా గెలిచే అవకాశం ఉన్న చోట్ల కుటుంబ సభ్యులకు టికెట్లును ఇవ్వించుకోవడంలో సఫలీకృతం అయినట్లు తెలుస్తుంది. ఇదీలావుంటే 66వ వార్డునుంచి సౌకత్ ఆలీ వైకాపా టికెట్టు ఆశించి బంగపడడంతో సౌకత్ ఆలీ అనుచరులు, కుటుంబ సభ్యులు, మత పెద్దలు నాగిరెడ్డి ఇంటివద్ద ఘెరవ్ చేసారు. ఆగ్రహం వ్యక్తం చేస్తు, ధర్నానిర్వహించారు. దీంతో టి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద కొంత ఉద్రిక్తత నెలకొంది. నమ్మించి మోసం



చేసారని సౌకత్ ఆలీ అనుచరులు ఆవేధనలను వ్యక్తం చేసారు. నిన్న మొన్న వచ్చిన ఇమ్రాన్‌కు టికెట్టు కేటాయించడం దారుణమని మండిపడ్డారు. తప్పును తెలుసుకొని వెంటనే తనకు టికెట్టును కేటాయించాలని లేనియెడల రెబల్‌గా బరిలో దిగుతానని హెచ్చరించారు. ఏది ఏమైన ఈ నెల 27వ తేదీన అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. అంతవరకు వేచిచూడాల్సిందే.




## ముమ్మడివరంలో మహిళ గొంతు కోసి పరారైన ఆగంతకులు



ముమ్మిడివరం : తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం సాయి నగర్ లో ఒంటరిగా ఉన్న సమయంలో విత్తనాల శ్యామల (64) మహిళలను గొంతు కోసి ఆగంతకులు పరారయ్యారు. ఆమహిళ తీవ్ర అస్వస్థతకు గురైంది. సంఘటనా స్థలానికి ముమ్మిడివరం సి.ఐ రాజశేఖర్, అమలాపురం డీఎస్పీ షేక్ మాసుమ్ భాషా ముమ్మిడివరం ఎస్సై చేరుకుని పరిశీలించారు.

## రోలర్ హకీ పోటీలకు ఆర్ఎంసీ విద్యార్థినులు



కాకినాడ: మహర్షి దయనంద్ యూనివర్సిటీ రోతక్ నందు ఈ నెల 18 నుండి 21 వరకు జరిగే జాతీయ స్థాయి ఇంటర్ యూనివర్సిటీ రోలర్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలకు కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజి విద్యార్థినులు సాయి మేఘన,కె.సాయి రహిత్య ఎంపిక అయ్యారని రంగరాయ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా.కె.బాబ్జి తెలిపారు.ఈసందర్భంగా జాతీయ స్థాయిలో విజయం సాధించి రంగరాయ వైద్యకళాశాలకు మంచి పేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.బాబ్జి,జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ఎం.రాఘవేంద్రరావు,కాలేజి ఫిజికల్ డైరెక్టర్.డా. కె.స్పర్జన్ రాజు పాల్గొని అభినందించారు.

## నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

### ఎన్నికల పరిశీలకులు బి. రామారావు

శ్రీకాకుళం: గ్రామ పంచాయితీ ఎన్నికలు నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనలు నిబంధనలు ప్రకారం నిర్వహించాలని గ్రామ పంచాయితీ ఎన్నికల అధికారులకు ఆదేశించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల అధికారుల శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో శాసనసభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారని, అదేస్ఫూర్తితో ఈ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ సూచించిన నిబంధనలు ప్రకారం నడవాలని చెప్పారు. ఎన్నికల నిబంధనలు ఎప్పటి కప్పుడు అప్ డేట్స్ అవుతుంటాయని చెప్పారు. ఎన్నికల సంఘం సరఫరాచేసిన పుస్తకాలు బాగా క్షున్నంగా చదివి అర్ధం చేసుకోవాలని చెప్పారు. అందులో ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులను అడగి తెలుసుకోవాలని అన్నారు.

## ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి :జనసేన డిమాండ్



కాకినాడ : స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించాలని జనసేన పార్టీ డిమాండ్ చేసింది.ఆపార్టీ పీఏసీ మెంబర్ బీజేపీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ,జనసేన కలిసి జిల్లాలో అన్నిచోట్లా నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని తెలిపారు.కాకినాడ రూరల్‌లో జనసేన 25,బీజేపీ 3 చోట్ల పోటీచేస్తున్నామని తెలిపారు.జెడ్.భావారం, అరట్లకట్ట గ్రామాల్లో మంత్రి జులుం వలన 6స్థానాల్లో పోటీచేయలేక పోతున్నామన్నారు. గ్రామీణంలో జనసేన 8,బీజేపీ 9జడ్పీటీసీ స్థానాల్లో తమ అభ్యర్థులు బరిలో ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ రౌడీయిజం చేస్తోందని, కొవ్వూరు గ్రామానికి చెందిన తమ అభ్యర్థిపై తప్పుడు కేసులు పెట్టి బైండోవర్ చేసి ఇబ్బందులకు గురిచేసారని అన్నారు.తాను చొరవ తీసుకున్నాక అభ్యర్థిని మార్గమధ్యంలో వదలి వెళ్లారన్నారు. దౌర్జన్యంగా గెలవమని జగన్ అదేశించారా ...అని మంత్రిని ప్రశ్నించారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని పోలీసులకు,ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంగనాపల్లిలో రెండు ఎంపీటీసీ సీట్లు ఏకగ్రీవం

### అభినందించిన మంత్రి కన్నబాబు



కాకినాడ రూరల్: వైఎస్సార్ సీపీ ఎంపిటిసి అభ్యర్థుల ఏకగ్రీవం పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో గంగనాపల్లి గ్రామం లో ఎంపీటీసీ అభ్యర్థులు చవ్వాకుల గనిలక్ష్మి, వాసం శెట్టి సత్యవేణిలు ఏకగ్రీవం అయ్యారు.అనంతరం మంత్రి కురసాల కన్నబాబు వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి కన్నబాబు మాట్లాడుతూ ఇరువురి ఏకగ్రీవ గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అందుకు తన వంతు సహకారం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సాసీపీ సీనియర్ నేత కురసాల సత్యన్నారాయణ, గంగనాపల్లి వైకాపా నాయకులు గీసాల శ్రీనివాసరావు ,పాండ్రంకి రాజు, సకల రాధాకృష్ణ, పిట్టలక్ష్మీనారాయణ, దుంపలపూడి సత్యనారా యణ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మప్రచార యాత్రలో భాగంగా వివిధ ఆలయాల సందర్శన







ధర్మ ప్రచార యాత్రలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటిస్తున్న స్వామి విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామిను కలిసి ఆశీస్సులు అందుకున్న ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేతో పాటు అనుచరగణం పాల్గొన్నారు.

భీమవరంలోని మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి

విస్సాకోడేరులో సోమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి

## సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్‌తో పాలకమండలి సభ్యులతో మొదట సమావేశం

- ఆలయాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దండి
- రానున్న వేసవిలో నీటిఎద్దడి రాకుండా చూడండి
- కరోనా వైరస్ మరియు ప్లాస్టిక్ నియంత్రణగా అజెండా



సింహాచలం: సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి నూతన పాలక మండలి సభ్యుల మొదట సమావేశం చైర్మన్ సంచయత గజపతి రాజు అధ్యక్షతన శుక్రవారం కృష్ణాపురం గోశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అతివేగంగా విస్తరిస్తూ ప్రపంచాన్ని కరోనా వైరస్‌పై సిబ్బందికి దీనిపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని మరియు ఈ సమయంలో ప్రయాణాలు సురక్షితం కాదని, తగు అవగాహన కల్పించాలని తీర్మానించారు. మరియు వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కొండ పైన దిగువున సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణ హితమైన పేపర్ ఆకులు మొదలగునవి వినియోగించి ఆలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మరియు దేవస్థానం ఈఓ ఎం వేంకటేశ్వర రావు, పి ఆర్ ఓ సునీల్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక వార్డు కార్యాలయ ప్రారంభోత్సవం

### వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్



చినవాల్తేరు: శుక్రవారం 21వ వార్డు చినవాల్తేర్‌లో స్థానిక వార్డు కార్యాలయాన్ని వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం వార్డ్ పరిధిలో గల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలే వైసీపీని విజయం వైపు నడిపిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుని వలె పనిచేసి జీవీఎంసీలో మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వార్డు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించిన వావిలపల్లి ప్రసాద్




కంచరపాలెం: జీవీఎంసీ 50వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా వావిలపల్లి ప్రసాద్ శుక్రవారం ఉదయం నామినేషన్ సమర్పించారు .. ఈమేరకు ఉదయం 10 గంటలకు మాధవధార ప్రాంతం శ్రీ కుంచుమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా బయలు దేరి జ్ఞానాపురం జీవీఎంసీ జోన్-4 కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మూడు ప్రాంతాల వికేంద్రీకరణ నినాదంతో నగరంలో 98 సీట్లు వైసీపీ కైవశం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేసిన ఆయన మేయర్ పీఠాన్ని ముఖ్యమంత్రి జగన్‌కు కానుకగా ఇస్తామని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ సినీయర్ నాయకులు సనపల చంద్రమౌళి, వార్డు మహిళా అద్యక్షురాలు పప్పల సునిత, సనపల బంగారురాజు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బర్కత్ అలీ నామినేషన్




కంచరపాలెం: వైసీపీ పార్లమెంట్ మైనారిటీ విభాగం అద్యక్షుడు బర్కత్ అలీ ఉత్తర నియోజకవర్గం జీవీఎంసీ 53వ వార్డు వైసీపీ కార్పొరేటర్‌గా అధికారికంగా శుక్రవారం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు జ్ఞానాపురం జీవీఎంసీ జోన్-4 కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ తన సేవను గుర్తించి కార్పొరేషన్ ఎన్నికల్లో ఆవకాశం కల్పించినందుకు వైసీపీ ముఖ్య నాయకులకు, ముఖ్యమంత్రి జగన్‌కు క ృతజ్ఞతలు తెలిపారు . అంతకుముందు ర్యాలీగా బయల్దేరిన ఆయన వెంట పెద్ద ఎత్తున ముస్లింలు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో వైసీపీ మైనారిటీ నాయకులు షేక్ బాబ్జి, అబ్బాస్, కణకరాజు, క ృష్ణ, పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

## గుజ్జు శ్రీదేవి నామినేషన్



కంచరపాలెం: వైసీపీ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి సతీమణి గుజ్జు శ్రీదేవి 54వ వార్డు కార్పొరెటర్ అభ్యర్థిగా శుక్రవారం మధ్యాహ్నం నామినేషన్ సమర్పించారు. ఈసందర్భంగా వైసీపీ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి మాట్లడుతూ 1995 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ వార్డు అద్యక్షునిగా పని చేస్తున్నానని, దివంగత నేత వైఎస్ .రాజశేఖర్ రెడ్డి తనయుడు జగన్ మోహన్ రెడ్డి పార్టీ స్థాపించిన తర్వాత వైసీపీ వార్డు అద్యక్షునిగా నేటి వంకూ కొనసాగుతున్నానని, అయితే వార్డు విభజన తరువాత 40వ వార్డు ప్రస్తుతం రెండు వార్డలుగా విభజించ బడ్డాయని, అందులో 53వ వార్డు బి.సి. కేటగిరికి కేటాయించారని, 54వ వార్డు జనరల్ మహిళా కెటగిరీకి కేటాయించారని అన్నారు. 54వ వార్డు అభ్యర్థిగా తమకు ఆవకాశం కల్పించాలని పార్టీ ముఖ్యనేతలకు కోరడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకు పార్టీ నుండి ఎటువంటి సమాచారమివ్వకపోవడంతో శుక్రవారం ఉదయం తన బార్య గజ్జు శ్రీదేవితో జ్ఞానపురం జీవీఎంసీ జోన్-4 కార్యలయంలో నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

## ఏసీబీ వలలో ట్రాన్స్‌కో అవినీతి చేప

వైఎస్సార్ కడప: జిల్లాలో ట్రాన్స్‌కో అవినీతి చేప చిక్కింది. విద్యుత్ మీటర్ కోసం లంచం తీసుకుంటూ ఓ ట్రాన్స్‌కో అధికారి ఏసీబీకి పట్టుబడ్డారు. వివరాలు.. రాయచోటి పట్టణంలో విద్యుత్ మీటర్ కోసం ఓ వినియోగదారుడు నిత్యం ఆఫీసుల చుట్టూ తిరిగాడు. కానీ రూ.15 వేలు ముట్టజెపితేనే పని అవుతుందని రాయచోటి వెస్ట్ జోన్ ఏఈఈ ఆర్.జయప్రకాశ్ నాయక్ పేర్కొన్నారు. లేకపోతే పని జరగదని హెచ్చరించారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన అధికారులు జయప్రకాశ్ బాధితుడి దగ్గర డబ్బులు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌లో డీఎస్పీ జనార్దన్ నాయుడు, సీఐ శ్రీనివాసులు రెడ్డి, రెడ్డప్ప, ఎస్ఐ నౌషాద్ భాషా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జివిఎంసి ఎన్నికల నిర్వహణకు పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: జివిఎంసికి జరుగుచున్న ఎన్నికల ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఎన్నికల అబ్జర్వర్ ప్రవీణ్‌కుమార్ గాజువాక మరియు అనకాపల్లి జోన్‌లలో పర్యటించారు. ఎన్నికల నిర్వహణ నిమిత్తం తీసుకున్న పలు చర్యలు జోనల్ కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ప్రక్రియను పరిశిలించి, రిటర్నింగు అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగు కేంద్రాలను పరిశీలించి, జోనల్ సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. అనకాపల్లిలో జరుగుచున్న పోలింగు సిబ్బంది శిక్షణా కార్యక్రమములో పాల్గోని స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు తగు సహకారాలు అందించాలని, ఎన్నికల నియమావళిని అందరు తప్పకుండా చదువుకొని ఎన్నికల నిర్వహణలో పాల్గోనాలని సిబ్బందికి హితవు పలికారు.

## ఎన్‌ఆర్‌సీ, ఎన్‌పీఆర్‌కు వ్యతిరేకంగా తీర్మానం

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వానికి షాక్ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన వివాదాస్పద ఎన్‌ఆర్‌సీ, ఎన్‌పీఆర్ చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బిల్లుపై మాట్లాడుతూ.. తనతో పాటు తన మంత్రివర్గంలోని చాలామందికి బర్త్ సర్టిఫికెట్లు లేవని అన్నారు.

## భారత్-దక్షిణాఫ్రికా సిరీస్ రద్దు!



న్యూఢిల్లీ: మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికాల మధ్య జరగాల్సిన మిగతా రెండు వన్డేలను రద్దు చేశారు. తొలి వన్డే వర్షం కారణంగా టాస్ కూడా పడకుండానే రద్దు కాగా, మిగిలిన రెండు వన్డేలను రద్దు చేస్తూ భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బీసీసీఐ) శుక్రవారం నిర్ణయం తీసుకుంది. కరోనాను మహమ్మారిగా డబ్ల్యూహెచ్‌వో ప్రకటించిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు అప్రమత్తమయ్యాయి. ఆ కమ్రంలోనే ఇప్పటికే పలు స్పోర్ట్స్ ఈవెంట్‌లు రద్దు కాగా, ఇప్పుడు భారత్-దక్షిణాఫ్రికాల వన్డే సిరీస్‌పై కూడా దాని ప్రభావం పడింది. ఆ క్రమంలోనే లక్నో, కోల్‌కతాల్లో జరగాల్సిన రెండు వన్డేలను రద్దు చేయడానికి బీసీసీఐ మొగ్గుచూపింది.

తొలుత అభిమానులకు ఎంట్రీ లేకుండా ఆ మ్యాచ్‌లు నిర్వహించాలని చూసినా, చివరకు రద్దు చేయక తప్పలేదు. దాంతో దక్షిణాఫ్రికా క్రికెటర్లు తమ స్వదేశాలకు తిరిగి పయనం కానున్నారు.. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)-13వ సీజన్‌ను వాయిదా వేయగా, ఇప్పుడు వన్డే సిరీస్‌కు ఆ సెగ తగలింది. ఈ సిరీస్‌ను రద్దు చేయడమే ఉత్తమమని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐలోని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. (ఐపీఎల్ 2020 వాయిదా)

అంతకుముందు ఐపీఎల్‌ను వాయిదా వేయడానికి బీసీసీఐ మొగ్గుచూపింది. కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు ఆంక్షల్ని విధించడంతో ఐపీఎల్‌ను వాయిదా వేయక తప్పలేదు. కనీసం రెండు వారాల పాటు వాయిదా వేయాలని ఫ్రాంచైజీలు కోరడంతో అందుకు బీసీసీఐ సానుకూలంగా స్పందించింది. దాంతో ఏప్రిల్ 15వ తేదీ వరకూ ఐపీఎల్ వాయిదా పడింది. మార్చి 29 నుంచి ఐపీఎల్ ప్రారంభం కావాల్సి ఉండగా, విదేశీ ఆటగాళ్ల వీసాల విషయంలో సమస్యలు తలెత్తడంతో దాన్ని వాయిదా వేయడం తప్ప మరొక మార్గం కనబడులేదు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com